# ములుగు ఆసుపత్రిపై పర్యవేక్షణాధికారి పట్టింపేది ?

**ములుగు ప్రభుత్వాసుపత్రిలో బెడ్ షీట్లు కరువు**
**రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నర్సులు**
**ఆసుపత్రిలో కొరవడిన పరిశుభ్రత ఎక్కడ తిన్న**
**ప్లేట్లు అక్కడే, రోగులతో ఇష్టారీతిగా మాట్లాడుతున్న వైనం**










**ములుగు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రోగుల పట్ల ఎంతో బాధ్యతాయుతంగా ఉండాల్సిన నర్సులు రోగుల పట్ల నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు. ఆసుపత్రిలో కనీసం పరిశుభ్రత కూడా మెయింటెనెన్స్ చేయడం లేదని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి సునీల్ తెలిపారు. ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించాల్సి ఉండగా రోగులు తిన్న ప్లేట్లు, ఆరటి తొక్కలు ఎక్కడివి అక్కడే ఉండటంతో రోగులు మరింత రోగాల బారిన పడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ప్రతి రోజు నిత్యం వందల సంఖ్యలో రోగులు జిల్లా నలుమూలల నుండి జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వస్తుంటారు. కొంత మంది ఓపీ చూపించుకుంటుండగా, మరికొంత మంది వివిధ రోగాలతో వచ్చి ఆసుపత్రిలో ఇన్ పేషంట్‌గా జాయినవుతారు. రోగులు పడుకునే బెడ్‌లపై బెడ్ షీట్లు వేసి మరొసటి రోజు ఉదయాన్నే మార్చాల్సి ఉండగా, ఆదివారం రోజు రోగుల బెడ్‌లపై బెడ్ షీట్లు వేయకుండా, వేసినవి మార్చకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఇదేమని రోగులు అడిగితే డ్యూటీలో ఉన్న నర్సులు రోగులు, సెక్యూరిటీ సిబ్బంది వారి అటెండెంట్ లతో వాగ్వివాదానికి దిగారు, మా ఇష్టమున్నట్లు చేసుకుంటాము ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చినట్లు సునీల్ పేర్కొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి లో రోగులు రోగాలు నయమవుతాయని వస్తే సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కొత్త రోగాలు వచ్చే అవకాశం ఉందని రోగులు పేర్కొంటున్నారు. విధిలేని పరిస్థితిలో రోగులే తమ బెడ్‌లపైన బెడ్ షీట్లు వేసుకొని కాలం వెళ్లదీశారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వాసుపత్రి నిర్వాహకులు, సిబ్బందిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని ప్రజలకు మేలు చేయాలని పలువురు కోరుతున్నారు.

# వార్త కథనానికి స్పందన

**లక్ష్మీదేవిపేటలో బేకరిని తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్‌పెక్టర్**
**వార్త కథనంపై నోటిసు ఇచ్చిన ఫుడ్ అధికారి**
**బేకరి పరిసరాల్లో పరిశుభ్రత పాటించని యజమాని**



**వెంకటాపూర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఉన్న బెంగుళూరు బేకరిని ములుగు జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రోహిత్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల బేకరిలో చెడిపోయిన ఆహార పదార్థాలు అమ్ముతున్నందున బాధితులు ఇచ్చిన సమాచారం మేరకు వార్త దినపత్రికలో ప్రజారోగ్యం పట్టని బేకరి నిర్వాహకులు అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనితో స్పందించిన ములుగు జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రోహిత్ రెడ్డి బేకరికి వచ్చి తనిఖీ చేసి నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేకరిలో అమ్మే ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండాలని, ఆహార పదార్థాల క్వాలిటీ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యంగా ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



**బేకరి పరిసరాల్లో పరిశుభ్రత పాటించని యజమాని...**
**ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు**

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని మణికంఠ బేకరి యజమాని బేకరి పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం లేదని గ్రామస్తులు తెలిపారు. షాపులో నాసిరకం, చెడిపోయిన తిను బండారాలు విక్రయిండమే గాక తన షాపు చుట్టు చెత్త చెదారంతో నిండిపోయినా పట్టించుకోవడ ం లేదు. షాపులో తిను బండారాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన వారు చెత్త చెదారం, డ్రైనేజీ నుండి వచ్చే దుర్వాసనతో ముక్కు మూసుకుంటున్నారు. అసలే సీజనల్ వ్యాధులతో ప్రజలు సతమతమవుతుండగా బేకరి నిర్వాహకులు లాభాపేక్షే లక్ష్యంగా షాపు నిర్వహణ జరుపుకుంటున్నారు. ఓ వైపు చెడిపోయిన ఆహార పదార్థాలు అమ్మడంతో ప్రజలు రోగాల బారిన పడటమే గాక, బేకరి పరిసరాలు పరిశుభ్రంగా ఉండక బేకరికి వచ్చిన వారు సీజనల్ వ్యాధుల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి చెందిన పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే పరిశుభ్రత పాటించని బేకరి యజమానిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతులకు రైతు భరోసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం


**ములుగు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ఆదేశం మేరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో రైతుల సమస్యలపై ఆదివారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను హామీలను రైతులకు ఇచ్చే రైతు భరోసాను వర్షాకాలం సీజన్ కు అయిపోతున్న గాని రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా రైతులను హరిగోస పెడుతున్న ఈ కాంగ్రెస్ పార్టీని ప్రజాక్షేత్రంలో బొంద పెట్టాలని రైతులకు న్యాయం చేయాలని ఆలోచనతోనే బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పంట సహాయం కింద రైతు భరోసా నిధులను తెలంగాణలోని ప్రతి రైతు అకౌంట్‌లో రైతు భరోసా నిధులు జమ అయ్యేంతవరకు కాంగ్రెస్ పార్టీ మీద బిఆర్ఎస్ పార్టీ యుద్ధం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ కల్లబొల్లి కథలు చెబుతూ 6 గ్యారంటీలను ఎగగొట్టే ఆలోచన లో ఉందని తెలిపారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు గానీ రైతు రుణమాఫీ గాని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరోగ్యంతో పాటు 420 హామీలను అమలు చేసేంత వరకు కాంగ్రెస్ పార్టీని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు సురేందర్, మాజీ ఎంపీపీ మసరగాని వినయ్ కుమార్, ఎంపీటీసీ లు విజయ రాం నాయక్, గొర్రె సమ్మయ్య, ఆరెందుల కుమార్, కోగిల మహేష్, ఓడెల్, ఆదిరెడ్డి, కుమార్, యువరాజు, గడ్డమీది భాస్కర్, దాసరి రమేష్, ఖాసీం, లింగమూర్తి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




# ములుగు వార్త

## జీవో 29 పైన ప్రభుత్వం పునరాలోచించాలి

**గ్రూపు 1 అభ్యర్థుల డిమాండ్లపై**
**ప్రభుత్వం మొండి వైఖరి వీడనాడాలి**
**అభ్యర్థుల పై పోలీసుల లాఠీచార్జ్‌ని ఖండించాలి**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్**



**ములుగు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ప్రభుత్వాలు ఇష్టారీతిలో జీవోలు తీసుకువస్తూ అభ్యర్థులకు న్యాయం చేసే విధంగా పరీక్షలు నిర్వహించకుండా వ్యవహరించడం సరికాదని, గత బిఆర్ఎస్ 55 జీవో తీసుకువచ్చి నిరుద్యోగుల వ్యతిరేకిగా మారితే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జీవో 29 తీసుకువచ్చి నిరుద్యోగుల పాలిట శాపంగా మారుతుందని, జీవో 29 ద్వారా అభ్యర్థులు నష్టపోతున్నారని రాజ్యాంగ మౌళిక సూత్రాలకు విరుద్ధంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థుల ఉద్యోగులను ఓపెన్ కేటగిరి లో పెట్టి ఉద్యోగ అవకాశాలను దూరం చేసే కుట్ర సరికాదని, మెయిన్స్ రాత పరీక్షల్లో రిజర్వేషన్ ప్రాతిపదికన విద్యార్థులను ఎంపిక చేయకుండా ఓపెన్ కేటగిరిలో పెట్టి ఉద్యోగ అవకాశాలను దూరం చేసే కుట్ర సరికాదని, మెయిన్స్ రాత పరీక్షల్లో రిజర్వేషన్ ప్రాతిపదికన విద్యార్థులను ఎంపిక చేయకుండా ఓపెన్ కేటగిరిలో తీసుకొని కేవలం ఫైనల్ సెలక్షన్‌లో రిజర్వేషన్ కే పరిమితం చేసే కుట్ర అని ఈ జీవో 29 ను ఇకనైనా ఉపసంహరించుకోవాలని, జీవో 55 రద్దు చేసి జీవో 29 తీసుకురావడం ద్వారా అభ్యర్థులకు న్యాయం జరిగింది ఏం లేదని, గ్రూప్ 1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో పోకుండా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షను రద్దు చేసి జీవో 29 రద్దు చేసి న్యాయం చేయాలని సామాజిక న్యాయం పాటించాలని సాగర్ ప్రభుత్వాన్ని కోరారు.

## అసంఘటిత కార్మికుల ఐక్య పోరాటాలే సమస్యలకు పరిష్కారం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*




నయా ఉదారవాద ఆర్థిక విధానాలపై అసంఘటిత కార్మిక ఐక్య పోరాటాలే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతాయని అఖిల భారత కార్మిక సంఘం కేంద్రం(ఏఐసిటియు) జాతీయ నాయకులు మద్దికాయల అశోక్ఓంకార్ అన్నారు. కర్నాటక శ్రామిక శక్తి ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 19, 20 తేదిలలో బెంగుళూరులో జరుగుతున్న రక్షణ రహిత కార్మికుల అనగా అన్ ప్రొటెక్టెడ్ వర్కర్స్ వారి సమస్యల మీద రెండు రోజుల వర్క్ షాప్‌లో ఏఐసిటియు జాతీయ నాయకులు కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ హాజరై మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాటం చేసి రాజ్యాంగ పరిధిలో సాధించుకున్న సుమారు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని నయా ఉదారవాద ఆర్థిక విధానాలను బలోపేతానికి ఉపయోగపడుతాయని, 93గా ఉన్న అసంఘటిత కార్మికులు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ వర్కర్స్‌లకు ఎటువంటి సామాజిక, ఆర్థిక, భద్రత లేకుండా వారిని పేదరికంలోకి నెట్టే విధంగా ఉన్నాయని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టియుఐ అనీష్ జార్జ్, ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్‌కుమార్, మొగిళి శ్రీనివాసరావు, కూతురు ఇంద్రారెడ్డి, దానయ్య, వెంకటేశ్వరరావు, శివాని, రమేష్, భద్రయ్య, మొగిళి, రాంబాబు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**రైతు భరోసా నిధులు వెంటనే జమ చేయాలి**
**జీవో 29తో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం**
**కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**
**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సునీల్ కుమార్**



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా రైతు పక్షాన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ నందు గల తెలంగాణ తల్లి విగ్రహం ముందు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్లెకార్డులు చేతబూని నరిసన కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సినియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అమలుకు వీలుకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్ వర్షాకాలం పంట చేతికి వచ్చే సమయ వరకు కూడా రైతు భరోసా నిధులు విడుదల చేయకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల సంక్షేమానికి జీవో 55 అమలు చేస్తే, రేవంత్ రెడ్డి సర్కార్ జీవో 55 రద్దు చేసి జీవో 29 తీసుకొచ్చి రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. జీవో 29తో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో ముఖ్యమంత్రి ప్రజా ధనం లూటీ చేయడానికి పథకం రూపొందించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, కుమ్మరి చంద్రబాబు, అల్లి శ్రీనివాస్, సప్పిడి రాం నర్సయ్య, తాడూరి రాఘు, దొడ్డ కృష్ణ, జాడి భోజారావు, కాళ్ల రామకృష్ణ, భట్టు రమేష్, వావిలాల రాంబాబు, లక్ష్మి నారాయణ, గండేపల్లి నర్సయ్య,కొండగొర్ల తిరుపతి, దన్నపునేని కిరణ్, బాజి యాదవ్, కిషోర్ , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు**
**లాకావత్ నరసింహ నాయక్**



**గోవిందరావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఆదివారంనాడు రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణబాబు, నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు, గోవిందరావుపేట బస్టాండ్ ఆవరణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్షా కార్యక్రమం చేపట్టారు. దీక్షలో వారు మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎలక్షన్ హామీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతు బంధు పథకాన్ని రైతు భరోసగా మార్చి ఎకరాకు రూ. 7500 వేలు చొప్పున సంవత్సరానికి రూ. 15000 వేలు రూపాయలు రైతులకు ఇస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే ప్రభుత్వము ఇప్పుడు అప్పుడు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేస్తూ వస్తూ, రైతులను నట్టేట ముంచుతున్నారని నరసింహ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, శనివారం నాడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానకాల సీజన్లో రైతులకు రావాల్సిన రైతు భరోసా ఈ సంవత్సరం ఇవ్వడం లేదు అనడం రైతులకు నిరాశ మిగిలింది. రబ్బి సీజన్ వరకు ఒక కమిటీని వేసి ఆ కమిటి నిర్ణయం తీసుకుంటే అప్పుడు ఎకరాకు రూ. 15000 చెల్లిస్తామని చెప్పడం, నిన్న మొన్నటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ప్రతి వేదిక మీద రైతు భరోసా ఈ నెల లాస్ట్ వరకు చెల్లిస్తామని చెప్పి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ విధంగా చెప్పడం రైతులను మోసం చేసినట్టే అని, రాష్ట్రంలోని రైతాంగం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు వాగ్దానాలను రైతులు మొత్తం గమనిస్తున్నారని అన్నారు. గతంలో లాగా మళ్లీ రైతులు అప్పులు చేసి పెట్టుబడి కొరకు నష్టంలో కూరుకు పోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకొని మీరిచ్చిన వాగ్దానం ప్రకారం ఈ నెల లాస్ట్‌వరకు రైతు భరోసా ప్రతి రైతుకు చెల్లించాలని, లేనియెడల ప్రతి గ్రామంలో రైతులు మీకు ఎదురు తిరగ తప్పదని తెలియజేస్తున్నాని అన్నారు. మునుముందు మరిన్ని రైతు దీక్ష ఈ కార్యక్రమాలు గ్రామస్థాయి నుండి మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వ్యాపిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండలం మాజీ ఎంపిపి సూడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఆలూరు శ్రీనివాస రావు, వెలిశాల సరూప, రామ చంద్రునాయక్, లకావత్ చందు లాల్, మాజీ సర్పంచ్ భూక్యా దేవా నాయక్, భూరెడ్డి మధు, చల్వాయి గ్రామ శాఖ అధ్యక్షులు నాం పూర్ణచందర్, బైకని ఓదెలు, రేండ్ల శ్రీను, బొల్లం ప్రసాద్, కొండా రమేష్, కొంపల్లి కృష్ణారెడ్డి, సామ రామ్ రెడ్డి, గోవిందరావుపేట గ్రామ అధ్యక్షులు, అక్కినపల్లి రమేష్, ఎండి బాబర్, అజ్మీర సురేష్, బత్తుల రాణి, అల్లం నేని హనుమంతరావు, సూర్నేని రవీందర్, నామాల మురళి, వర్దం చందర్ రాజ్, ఊట్ల మోహన్, బొల్ల రాజాలు, ఆ ఎండి ఫక్రుద్దిన్, మాచినేని సాంబశివరావు, దూడపాక రాజేందర్, శ్యామల సమ్మిరెడ్డి, సూడి ఇంద్రారెడ్డి, బండపల్లి సాంబయ్య, కంపాటి కృష్ణ, గుండె శ్యామ్, పోరిక స్వామి, కన్నెబోయిన సమ్మయ్య, చుంచు యాకూబు, రసపుత్ హనుమంత్, పసుల భద్రయ్య, నల్లబోయిన కృష్ణారావు, రైతులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి దిక్సూచి గురువులు

**-పోలోజు శ్రీహరి రచించిన రాష్ట్ర భక్తి గీతాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క**

**ప్రభాతవార్త- సుబేదారి:** బావిభారత పౌరులను తీర్చిదిద్ది నేటి సమాజానికి దిక్సూచి గురువులు మాత్రమేనని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం హన్మకొండ టిటిడి కళ్యాణ మంటపంలో రాష్ట్ర ప్రభుత్వం బాషోపాధ్యా యులకు పదోన్నతి కల్పించిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత బాషాంజలి ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని సన్మార్గంలో నడిపించే మార్గదర్శి గురువు, తల్లిదండ్రుల తర్వాత అంతటి బాధ్యత చూపే ఆదర్శ మూర్తి ఉపాధ్యాయుడు అని తల్లిదండ్రులు కనిపెంచితే గురువులు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని సన్మార్గంలో నడిపించే బాధ్యత గురువు తీసుకుంటాడని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే ప్రజా భవన్ కంచెలు తొలగించిన పకడ్బంధీగా పరీక్షలు నిర్వహించడం కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషనర్‌ను ప్రకాళన చేశాం పదేళ్లుగా వాయిదాలు పెడుతున్నారని ఉద్యోగులను భర్తీ చేశాం. 15వేల మంది పోలీస్ సిబ్బంది కొత్తగా నియమించాం. 1637 ఇంజనీరింగ్, పోస్టుఉ 65 రోజుల్లోనే 11067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశాం డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చినం పరీక్షలు నిర్వహించిన నియమక పత్రాలు అందించామన్నారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలే పేపర్ లీకేజీలు చేసి విద్యార్థులతో ఆటలు ఆడుతున్న గత ప్రభుత్వం యువకుల పట్ల ప్రేమ ఒలకపోయడం నీచమైన బుద్ధి అని నిరుద్యోగుల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధిపొందాలని కొందరు చూస్తున్నారని వాళ్ల మాయమాటలు నమ్మద్దని మంత్రి సీతక్క అన్నారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యావేత్తలు ఈ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజా పాలన అందిస్తున్నఈ ప్రభుత్వానికి అండగా ఉండాలని సీతక్క అన్నారు. అనంతరం పోలోజు శ్రీహరి రచించిన రాష్ట్ర భక్తి గీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**



ఆర్ఎస్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఓడ వాడ నుండి బస్టాండ్ వరకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామాలయం ఆరవణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవాహబ్ ప్రొఫెసర్ గద్దె రమేష్ మాట్లాడుతూ సంఘ సేవకులు ధర్మం వైపు నడవాలని, సంఘంయొక్క నియమాలు పాటిస్తూ దేశ రక్షణ కోసం పాటు పడాలని, దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా , మండల కర సేవకులు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## జంపన్న నాయక్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**మెగా కంటి పరీక్షల శిబిరానికి 700 మంది హాజరు**
**నిరుపేదల ఎంతటి సహాయానికైన తాను సిద్ధం**
**బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న నాయక్**



**ములుగు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** నిరుపేద వృద్ధుల కండ్లకు వెలుగులు అందజేయాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు, జంపన్న ట్రస్టు వ్యవస్థాపకులు భూక్య జంపన్న నాయక్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని పత్తిపల్లి రోడ్డులో ఉన్న జంపన్న చారిటబుల్ ట్రస్టు కార్యాలయ ఆవరణలో ఆదివారం తన స్వంత ఖర్చులతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన శంకర కంటి ఆసుపత్రికి చెందిన వైద్యులను తీసుకువచ్చి క్యాంపు ఏర్పాటు సుమారు 425 మంది వృద్ధులకు కంటి పరీక్షలు చేయించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సాగిన వైద్య శిభిరంలో వృద్ధులు, మహిళలు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 104 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరమైనట్లు జంపన్న నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు మాట్లాడుతూ నిరుపేదల బ్రతుకుల్లో మార్పులు తీసుకురావడానికి భూక్య జంపన్న నిరంతరం ప్రజల నడుమ ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ జనమే ఊపిరిగా పనిచేస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ కంటి వైద్య శిబిరానికి ములుగు జిల్లా నలుమూలల నుండి వృద్ధులు, మహిళలు హాజరై పరీక్షులు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో 104 మందికి ఆపరేషన్‌లు అవసరమని వైద్యులు నిర్ధారించారు. వీరిని తన స్వంత ఖర్చులతో బస్సులో హైదరాబాద్ తీసుకెళ్లి వారికి ఆపరేషన్ లు చేయించి తిరిగి వారిని ములుగు కు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ ఇప్పటి వరకు రెండు సార్లు క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంత పెద్ద ఎత్తున వచ్చి పరీక్షలు చేయించుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 700 మంది హాజరు కాగా వారికి జంపన్న నాయక్ భోజనాలు సైతం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుండారపు రాజు, అన్నారపు నాగార్జున, బాదావత్ రాజ్ కుమార్, నాజర్, విక్రమ్ యాదవ్, శ్రీనివాస్, సాగర్, నేరెళ్ల శ్రీకాంత్, వీరబోయిన రాజేందర్, పడిదెల మహేందర్, మరియు ట్రస్ట్ సభ్యులు సుమారు 50 మంది పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీదేవి భూదేవి సమేత వేటవేంకటేశ్వరుని తెప్పోత్సవం

## గోవిందా.. హరిగోవిందా.. వెంకటరమణ గోవిందా..నామస్మరణాలతో మారుమ్రోగిన ఆలయం

## భక్తజనంతో పోటేత్తిన శ్రీవారి ఆలయం ఆవరణం



గార్ల, అక్టోబర్20 ప్రభాతవార్త: మండల పరిధి మద్రిగూడెం గ్రామసమీపాన వెలసిన శ్రీవేటవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వేటవెంకటేశ్వరుని తెప్పోత్సవం కనుల పండువగా నిర్వహించగా చుట్టు ప్రక్కల గ్రామాలు, జిల్లాల నుండేయే కాకా హైదరాబాద్, నల్గోండ జిల్లాల నుండి వచ్చి దర్శించుకున్న భక్తులు పునీతులైనారు. మద్రిగూడెం గ్రామసమీపంలో సాక్షాత్తు ఏడుకొండల స్వామి వేట మార్గాన వచ్చి వెలసిన శ్రీవేటవెంకటేశ్వస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వరోజు ఆదివారం స్వామి, అమ్మవారలను అభిషేకం నిర్వహించి పసుపుకుంకుమలు, పట్టువస్త్రాలు సమర్పించి పూలమాలలతో ఘనంగా అలంకరించారు. మద్యాహ్నం 2గం.ల నుండి 4గం.ల వరకు పూలమాలలతో అలంకరించిన ప్రత్యేక రథంపై శ్రీదేవి,భూదేవి సమేత వేటవెంకటేశ్వరస్వామి వారలను అలంకరించి ఆలయం ఆవరణంలో గరుడసేవలు భక్తిగా నిర్వహించారు. అనంతరం గం.4.05ని.లకు అనాదిగా వస్తున్న ఆనవాయితీగా ప్రతీయేటా లాగే శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరుడున్ని ఆలయ ఆవరణంలో ఆనాటి కాలంలో నిర్మించిన కోనేరులో ప్రత్యేకంగా పూలమాలలతో సుందరంగా అలంకరించిన హంసతెప్పవాహనంపై గోవిందా హరిగోవిందా.. వెంకట రమణగోవిందా గోవిందా... అంటు అర్చకుల, భక్తుల నామస్మరణంతో ఆలయం ఆవరణమంతా మారుమ్రోగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.సమత, వంశపారంపర్య ఆలయ అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు, రామాచార్యులు, యాదగిరిస్వామి, శ్రీనివాసాచార్యులు, నందకుమారస్వామి, నచ్చికేతన్‌స్వామి, నరసింహచార్యులు, శ్రీధరస్వామి, రమేష్‌స్వామి, సాయివణింద్రస్వామి, ప్రవీణ్‌కుమార్‌స్వామి తెప్పోత్సవాన్ని కనుల పండువగా అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు తెప్పోత్సవాన్ని కనులారా తనివితీర తిలకించి దర్శించుకొని జన్మసార్థకం చేసుకున్నారు. ఈతెప్పోత్సవాన్ని గార్లకు చెందిన కోట వంశస్తులు ప్రత్యేకంగా పాల్గొని నిర్వహించడం ఆనవాయితీ. ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ నేతృత్వంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. అమ్మపాలెం గ్రామస్తులు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, గార్ల మాజి సర్పంచులు అజ్మీర బన్సీలాల్ పద్మావతి, గంగావత్ లక్ష్మణ్‌నాయక్ భారతీదంపతులు, మద్రిగూడెం మాజి సర్పంచ్ మూడ్‌నందులాల్, మాజీఎంపిటిసిలు, అమ్మపాలెం గ్రామస్తులు, గార్లమద్రిగూడెం ప్రముఖులు, టిటిడి దేవస్థాన ప్రచార కమిటీ సభ్యులు మాళోత్ రాములునాయక్, పుల్లఖండం రమేష్‌బాబు దంపతులు, పర్చూరి కుటుంబరావు కనకలక్ష్మీ దంపతులు, పుల్లఖండం వేణుగోపాల్ కవిత, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, పబ్బిశెట్టి రంగారావు తరంగిణి దంపతులు, పుల్లఖండం శ్రీనివాస్ లక్ష్మీ, రాంబాబు దంపతులు, చంటి, బంజార యువజనసేన భూక్య రాంసింగ్, గిరి, రమేష్, శ్రీనివాస్‌గుప్తాదంపతులు, కనకశేఖరం దంపతులు, అధికసంఖ్యలో భక్తులు, చుట్టుప్రక్కల మండలాల ప్రజలు, ఇతర జిల్లాలకు చెందిన భక్తులు, తదితరులు పాల్గొని తెప్పోత్సవాన్ని తిలకించారు.

# నల్లబెల్లి మండలంలో డీసీవో సుడిగాలి పర్యటన

## పిఎసిఎస్‌లో ఆకస్మిక తనిఖీ

నల్లబెల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధికారి మాటేటి నీరజ నల్లబెల్లి మండలంలో ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని బోల్లోనిపల్లిలో ఇటీవల నిర్మించిన సొసైటి గోదాముతో పాటు ఫంక్షన్ హాల్‌ను ఆమె పరిశీలించిన అనంతరం మేడపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాన్ని, గుండ్లపహాడ్ భవనాన్ని, గుండ్లపహాడ్ శివారులోని నిర్మించబోయే ప్రాథమిక సహకార సంఘానికి సంబంధించిన హెచ్‌పి పెట్రోల్ బంక్ స్థలాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో ఆకస్మికంగా రికార్డు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోడౌన్‌లను, కార్యాలయాన్ని ఆమె సందర్శించి రికార్డులను పరిశీలించినట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం సిబ్బంది, పాలక మండలి అధ్యక్షులు చెట్టుపల్లి మురళీధర్‌రావుతో ఆమె సహకార సంఘానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాభోయే వర్షాకాలం పంటల ధాన్యాలను కొనుగోలు చేసేందుకు సహకార సంఘం సిద్ధంగా ఉండాలని ఆమె ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు. వీరి వెంట డిసిసి బ్యాంకు ఇంజనీర్ కొంగ మోహన్, డీసీవో సీనియర్ అసిస్టెంట్ మనోహర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, సిబ్బంది, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో మంత్రి సీతక్క పర్యటన

## సీసీబీటీ రోడ్లకు భవనాలకు శంకుస్థాపన

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పొలదుగు వెంకటకృష్ణ

గోవిందరావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :



గోవిందరావుపేట మండలంలోని ఉదయం 8 గంటలకు బుస్సాపూర్, దుంపెల్లి గూడెం, తాతయ్యపల్లి, పాపయ్యపల్లి, గాంధీనగర్ క్రాస్, మొద్దులగూడెం క్రాస్ బీటీ రోడ్ల రెన్యువల్ మరియు గాంధీనగర్ గ్రామంలోని అంగన్వాడీ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి సీతక్క విచ్చేసి రోడ్లకు మరియు భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. కావున కార్యక్రమానికి మండలంలోని రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకురాల్లు అందరూ హాజరయి విజయవంతం చేయ్యాలని గోవిందరావుపేట మండల అధ్యక్షుడు పొలదుగు వెంకటకృష్ణ కోరారు.

# రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనంకు బయలుదేరిన ఏఈఓలు...



భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త

వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు నియమితులై ఏడు సంవత్సరాలు పురస్కరించుకొని ఆదివారం రోజున హైదరాబాద్‌లో తలపెట్టిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జయశంకర్ జిల్లా కేంద్రం నుండి ఏఈవోలు భూపాలపల్లి జిల్లా చైర్మన్ పోలు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బయలుదేరారు. వారితోపాటు అధ్యక్షుడు రమణ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, కోశాధికారి నాగరాజు, మహిళ ఏఈవోలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా పోలు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ తరపున అమలు చేసిన వివిధ ప్రతిష్టాత్మక పథకాలను విజయవంతంగా అమలు చేసినట్టు వ్యవసాయ విస్తరణాధికారులు గత ఏడు సంవత్సరాల్లో చేస్తున్న క్షేత్రస్థాయిలో ఎదురైన చేదు అనుభవాలను అలాగే కష్టనష్టాల గురించి చర్చించుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశానికి తరలి వెళ్తున్నట్లు మట్లాడారు.

# రైతు రాజు కావాలా... రైతు బికారి కావాలా...?

## రైతుపాలిట కేసిఆర్ దేవుడైతే..!

## అదే రైతులకు కాంగ్రెస్ యముడైంది..!

## స్తంభించిన ట్రాఫిక్...జామ్ అయిన కాంగ్రెస్...

## నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన సెగలు...




భూపాలపల్లి, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసాపై చేసిన నాగేశ్వర్ రావు రైతు భరోసా పై చేసిన వాక్యాలపై రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ తరుపున నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆదేశాల మేరకు భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మండల అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ పాలనలో బీడుబారిన భూములు, ఉరి కొయ్యలకి వేలాడిన రైతులను, అన్ని ఉన్నా కడుపు మాడ్చుకుని బ్రతుకుతున్న తెలంగాణ బిడ్డల కష్టాలను చూసి పుట్టిన భారత(తెలంగాణ) రాష్ట్ర సమితిని తన నాయకత్వంలో ప్రజలందరినీ ఒక్క తాటిపై తీసుకువచ్చి మన నీళ్ళు, నిధులు, నియామకాలె ధ్యేయంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని భారత దేశంలోనే ధాన్య భాండాగారంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గారి నాయకత్వంలో నిలిచింది. రైతుల పట్ల ప్రజల పట్ల వరి సమస్యల పరిష్కారం కొరకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు కూడా అండగా ఉంటుంది అన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎంపీపీలు రఘుపతి రావు, విద్యాసాగర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ సంపత్, మున్సిపల్ ఫ్లోరన లీడర్ నూనె రాజు, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఖరీమ్ మున్సిపల్ కౌన్సిలర్ మురళీ, జక్కం రవి, తిరుపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బండారి సంపూర్ణ రవి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కాసర్ల దేవేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు రఘుపతి, ఆలయ చైర్మన్ కుమార్ రెడ్డి, గండ్ర యువసేన నాయకులు కరాటే శ్రీను, యూత్ నాయకులు చిరంజీవి, అంబాల జగదీష్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్లు ప్రవీణ్, తాళ్లపల్లి సూరేందర్ గౌడ్, సమ్మయ్య, మల్లయ్య, బంటు రమేష్, పట్టణ మరియు మండల నాయకులు నర్సయ్య, డైరెక్టర్ లక్ష్మయ్య, మహేష్, ఉప్పుల రమేష్, పోనగాని రమేష్, గాజుల రవి, బండి శ్రీను, మల్లయ్య, సుధాకర్, అనిల్, లట్ట రాజబాబు, దేవేందర్ రావు, పిల్లి వేణు జుమ్మలాల్, డా. రఘు, డా. తిరుపతి, మోతే రాజు, దండ్ర కుమార్, వెన్నెంపల్లి కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, లక్కం దేవేందర్, వాసాల స్వప్న, బోడ పద్మ, చాట్ల రాములు, దాసరి బ్రహ్మరెడ్డి, నరసింహ చారీ, మామిడి కుమార్, పోలవేణి అశోక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ డ్రైవింగ్‌పై కేసులు నమోదు

నర్సింహులపేట,అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రంతోపాటు ఖమ్మం..వరంగల్ జాతీయ రహదారిపై ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించినట్లు ఎఎస్ఐ వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తనిఖీల్లో భాగంగా రోడ్డు నిబంధనలు పాటించకుండా రాష్ డ్రైవింగ్ చేస్తున్న వాహన ఛోదకులపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమాన విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రమేష్, రవి, రమేష్ తదితరులున్నారు.

# ఆశ్రమ స్కూల్స్‌లో చేపట్టిన పనులకు మోక్షం ఎప్పుడో ...?

### నిధులు లేమితో ఆ పనులు వదిలేశారా

### ఐటిడిఏ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే నిలిచిపోయాయా

### ఒక్కొక్క గేటుకు రూ. 10 లక్షల వంతున 9 స్కూల్స్‌లో ఈ పనులు

### తాడ్వాయి, చిన్నబోయినపల్లి స్కూల్స్ లో పనులు ప్రారంభించి వదిలేశారు

**తాడ్వాయి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** ఆశ్రమ స్కూల్స్ లో చేపట్టిన ఈ పనులకు మోక్షం ఎప్పుడో అని అధికారులను పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు అధనపు గదులు లేక అవస్థలు పడుతున్నారు. మొదటిగా కోటి రూపాయలతో అధనపు గదుల పనులు ప్రారంభించారు. ఈ పనులతో భవనం పూర్తి అయిందే కాని అధనంగా నిధులులేక కాంట్రాక్టర్ ఆపేశారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి పలు దఫాలుగా తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. మరొక సారి రూ. 60 లక్షల నిధులను మంజూరు చేశారు. మిగతా పనులు చేసి కాంట్రాక్టర్ పత్తా లేకుండా వెళ్లాడు.కానీ ఐటిడిఏ నిధులు లేక కొద్ది రోజులు ఓపిక పట్టాలని అధికారులు కాంట్రాక్టర్లకు తెలిపారు. చేసేదేమీ లేక కాంట్రాక్టర్ పనులను వదిలి వెళ్లారు. రెండు సంవత్సరాలు దాటింది. ఇప్పటి వరకు పనులు పూర్తి చేయలేదు. ఆ పనులు ఎందుకు ఆగాయో అనేది పాఠశాల నిర్వాహకులు సందిగ్దంలో ఉన్నారు. అధనపు గదులు లేక ఆశ్రమ స్కూల్ విద్యార్థులు ఇబ్బంది పడేవారు. ఇదిలా ఉండగా, ఇదే స్కూల్‌లో మరొక పనిని మొదలు పెట్టారు. విద్యార్థులు బయటకు వెళ్లకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం రెండు గదులను నిర్మిస్తున్నారు. నిర్వాహకులు ఒప్పుకోవడంతో రెండు గదుల పనులు పూర్తయ్యాయి. ఈ గదులకు రక్షణ కవచంగా ప్రహరీ గోడను నిర్మించారు. చేసిన పనులకు బిల్లులు రాక ఈ కాంట్రాక్టర్ సైతం ఇక్కడి పనులు వదిలి వెళ్లారు. తాడ్వాయి హైస్కూల్, చిన్న బోయినపల్లి ఈ రెండు స్కూళ్లలో మాత్రమే ప్రారంభ దశలో పనులు నిలిచిపోయాయి. ఈ పనులు ఎందుకు ఆగిపోయాయనేది అనుమానస్పందంగా ఉంది. కాంట్రాక్టర్‌లకు ఇంత కంటే ఎక్కువ సులభమైన పనులు ఎక్కడ దొరుకుతాయని పలువురు అంటున్నారు. పనులను వదిలేసి వెళ్లడం ఏమిటనేది ప్రశ్నార్ధంగా మారింది. ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు పట్టింపు లేనట్లుగా ఉన్నట్లు తెలుస్తుంది.









## గ్రామానికి 2 వైకుంఠ రథాలు



**ఇనుగుర్తి,అక్టోబర్ 20, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఇనుగుర్తి గ్రామానికి చెందిన కులకతీతంగా నాయకులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకుని పాల్గొని,గ్రామానికి వైకుంఠ రథాలు అవసరముందని నిర్ణయించుకున్నారు.సమావేశంలో బాగంగా వద్దిరాజు రవిచంద్ర తండ్రి వద్దిరాజు నారాయణ జ్ఞాపకార్థం ఒక రథం,ఎం హుస్సేన్ తండ్రి బాబా జ్ఞాపకార్థం ఒక్క రథాన్ని ఇరువురి తండ్రుల వర్ధంతి జనవరి 2025లో ఉండటంతో ఎంత ఖర్చైనా భరించి గ్రామానికి అందచేస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా గ్రామప్రజలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వద్దిరాజు పెద్దవెంకన్నపింగిలి శ్రీనివాస్, చిన్నాల కట్టయ్య, చంద్రయ్య, మదు, మహేందర్‌రెడ్డి, నాగన్న, రామన్న, జి మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్,కె మహేందర్‌రెడ్డి, రామన్న, రమేష్, వెంకటేశ్వర్లు, రజినికాంత్, శ్రీనివాస్, ఎం రమేష్, ఏలాద్రి, ప్రభాకర్, శ్రీశైలం తదితరులుపాల్గొన్నారు.

## ఎమ్మెల్సీఅభ్యర్థిగా డాక్టర్ దుర్గం రవి

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

తెలంగాణ శాసన మండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గాల నుంచి డాక్టర్ దుర్గం రవిని అభ్యర్థిగా నిలపాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇందుకు డాక్టర్ దుర్గం రవికి ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా ఐక్యమత్యంతో సంఘీభావం తెలపాలని రాష్ట్ర నాయకత్వం కోరింది. అంతేకాకుండా వరంగల్, హన్మకొండ, జిల్లాలు కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రభుత్వ



ఉపాధ్యాయ ప్రతినిధిగా శాసన మండలిలో ప్రాతినిధ్యాన్ని సాధిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్, హన్మకొండ, జిల్లా అధ్యక్షులు తాల్లపల్లి ప్రకాశ్ గౌడ్, గుజ్జ వెంకటేశం, ఉమ్మడి జిల్లా బాధ్యులు రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మచారి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి కుటుంబానికి చేయూత



**చిన్నగూడూరు,అక్టోబర్20,ప్రభాతవార్త**

మండలకేంద్రానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు షేక్ అబ్బాస్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా ఆదివారం ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘం మండల అధ్యక్షుడు దేశగాని కృష్ణ, మండల కార్యదర్శి బీసు మల్లేషం, కోశాధికారి గంధసిరి శ్రీపాల్ చేతుల మీదుగా అబ్బాస్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అబ్బాస్ గ్రామంలో అనేక మంది పేదలకు సేవలు అందించి మంచి పేరు తెచ్చుకొని ప్రజల మన్ననలు పొందారని అన్నారు. వారు భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని వారి కుటుంబానికి ఆర్ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి లింగన్న, రేసు వెంకన్న, మాచర్ల ఉపేందర్, సుదగాని నాగేష్, హరీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్



**ఇనుగుర్తి,అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న అన్నారు.వర్షాకాలం రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగొట్టినందుకు నిరసనగా భస్టాండ్ సెంటర్లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు వర్షాకాలం పూర్తి ఐనప్పటికి రైతు భరోసా ఇవ్వకుండా.రైతు భరోసాపై మాట మార్చి రైతులను మోసం చేస్తుందన్నారు.ఎన్నికలప్పుడు ఇచ్చిన 6హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి,గ్రామపార్టీల అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య,పింగిలి శ్రీనివాస్,కార్యకర్తలు,నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి బస్టాండ్ సర్కిల్ సుందరీ కరణకు రంగం సిద్ధం

### కుటీర పరిశ్రమలకు నిలయంగా మారిన అంబేద్కర్ చౌరస్తా

### వ్యాపార సముదాయాలను వెంటనే తొలగించాలి: తహసిల్దార్, ఎంపీడీవో.. అయోమయంలో వ్యాపారస్తులు

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో ఉన్న సిద్దిపేట్, కరీంనగర్, వరంగల్ హైవే రోడ్డును అనుకొని ఉన్న బస్టాండ్ సర్కిల్‌లో గత 40 సంవత్సరాల నుండి చిన్న చిన్న కుటీర పరిశ్రమలు, పాన్ షాపులు, కటింగ్ షాపులు, ఛాయ దుకాణాలు, ఫ్రూట్స్ షాప్స్ చిన్న చిన్న వ్యాపార సముదాయంగా ఏర్పాటు చేసుకున్నప్పటికీ డబ్బాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ప్రతిసారి సుందరీకరణ చేయుటకు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు పలుమార్లు సుందరీకరణకు చేయుటకు ప్రతి పదాలను పంపగా అదే క్రమంలో అభివృద్ధి కోసం రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల సుందరీ కరణ చేయుటకు కాంగ్రెస్ పార్టీ నాయకుల మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకపోగా ప్రతిపాదనలు కూడా పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరించాలని, దీనికి సంబంధించిన విషయాలపై చర్చించి అనంతరం కూడా అధినేత వెంకట్రామిరెడ్డి రూ.1.53కోట్లను కూడా కాకతీయ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జంక్షన్ అభివృద్ధికి కేటాయించుటకు ప్రాతిపదనాలను కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వివరాలు సేకరించినట్లు ఈ సందర్భంగా తెలిపినప్పటికే ఎల్కతుర్తి అంబేద్కర్ బస్టాండ్ జంక్షన్ సుందరీకరణకు పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. పగడ్బందీ సర్వేలో తహసిల్దార్, ఎంపీడీవో కుటీర పరిశ్రమలను, చిన్న చిన్న డబ్బాలతో ఏర్పాటు చేసుకున్న వ్యాపారస్తులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి డబ్బాలను తొలగించడం కోసం స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో ఎస్.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేస్తూ డబ్బాలను పది రోజుల్లో తొలగించాలని, బస్టాండ్ సర్కిల్‌ను సుందరీకరణకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ యొక్క అనుమతులు జిల్లా కలెక్టర్ కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి ఎల్కతుర్తి జంక్షన్ డెవలప్మెంట్ అథారిటీ రహదారుల వైస్ చైర్మన్ ఈనెల 12న సందర్శించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పూర్తి నివేదికను సమర్పించినప్పటికీ ప్రాథమిక అంచనాల ప్రకారం కోటి రూ.53లక్షలను కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు పూర్తి నివేదికను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సమర్పించినట్లు వారు తెలిపారు. సదరు వ్యాపారస్తులు పది రోజులలో డబ్బాలను తొలగించే కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని పర్యవేక్షణలో శనివారం స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, ఇంజనీర్ పర్యవేక్షణ చేశారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు



ఇంద్రసేనారెడ్డి, సుకినే సంతాజి, అంబాల స్వామి, పాక రమేష్, శనిగరం వెంకటేష్, డాక్టర్ రమేష్, జగన్ వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

### ఉపాధి కోల్పోవుచున్నాము సహకరించాలి

చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని బతుకుతున్నప్పటికి కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు వ్యాపారస్తులకు సహాయ సహకారాలు అందించాలని భార్ భార్ షాపు యజమానులు జంపాల రాజు, మనోజ్, పండ్ల దుకాణాల యజమానులు వీడియో ద్వారా తెలిపారు... చిన్న చిన్న డబ్బాలలో కుటుంబ పోషణ చేసుకుంటున్న క్రమంలో కూడా డెవలప్మెంట్ అథారిటీ ఆదేశ మేరకు సుందరీకరణతో లాభం నష్టం ఉంటుందని, షట్టర్ల ద్వారా ఆదాయం సన్నగిల్లి ప్రమాదం ఉందని వారు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**పాలకుర్తి, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ నాయకులపై అసత్య ఆరోపణలు మానుకోవాలని మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసినటువంటి అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. శనివారం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతిచెందిన లకావత్ శ్రీను మరణానికి కాంగ్రెస్‌పార్టీకి ఎటువంటి సంబంధం



లేదన్నారు. మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. తమ నాయకురాలు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిపై, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు, మాజీమంత్రి 35ఏళ్ల రాజకీయ జీవితం అనుభవించి పదినెలలు లేకపోయేసరికి ఓటమిని జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నంచేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శ్రీను మరణానికి కారకులైన ఆరుగురు వ్యక్తులు మీ బీఆర్ఎస్ కార్యకర్తలేనని ఆరోపించారు. దానిని పక్కదారి పట్టించడంకోసమే కాంగ్రెస్‌నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్యగౌడ్, జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జలగంకుమార్, గుగ్గిళ్ల ఆదినారాయణ, మాజీ ఎంపీపీ యాకసోమయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్, పట్టణ మాజీ సర్పంచన వీరమనేని యాకాంతరావు, చిలువేరు కృష్ణమూర్తి, ఎండి.సలీం, మూల వెంకటేశ్వర్లు, లావుడ్య భాస్కర్, సుధాకర్, రమేష్, పుల్లయ్య, రంగయ్య, మహేందర్‌రెడ్డి, బెల్లి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాములు కుటుంబానికి ఆర్థికసాయం అందచేత


**దేవరుప్పుల, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :**



నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కొత్తవాడకు చెందిన రాసాల రాములు మరణించగా మండల కాంగ్రెస్‌పార్టీ నాయకుడు తోటకూరి పాండుకృష్ణ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో నాయకులు కాసారపు ధర్మారెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, జక్కుల గంగరాజు, రేగటి సోమన్న, పులిగిల్ల వెంకన్న, తోటకూరి వెంకన్న, రెడ్డిరాజుల యాకన్న, ఆకుల సోమనర్సయ్య, ఆకుల సంతోష్, నీలారపు మహేష్, నడిదే చల్మారెడ్డి, తీగల కొండయ్య, కారుపోతుల విజయ్, నాతి పూర్ణచందర్, తోటకూరి రవీందర్, పులిగిల్ల సోమనర్సయ్య, రాసాల కర్రయ్య, సంతోష్, లింగస్వామి పాల్గొన్నారు.

## రైతుబంధు విడుదల చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలోధర్నా

**బచ్చన్నపేట, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేయకుండా రైతులపట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులతో కలిసి ఆదివారం పెద్దఎత్తున ధర్నా, రస్తారోకో నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు వెంటనే రైతుబంధు విడుదల చేయాలని కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్‌పార్టీ నాయకులను పోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, పట్టణపార్టీ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, ముఖ్యనాయకులతోపాటు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్‌పదవి బీసీఏ సామాజిక తరగతులకే కేటాయించాలి

**పాలకుర్తి, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :**



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ప్రకారం బీసీ ఏ సామాజిక తరగతులకు కేటాయించాలని ప్రజాసంఘాల జిల్లా నాయకులు ఏదునూరి మదార్ అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో మదార్ మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ప్రకారం బీసీ ఏ సామాజిక తరగతులకు కేటాయించకుండా వారిని విస్మరించి నిబంధనలకు విరుద్ధంగా నియమిస్తున్న పాలకమండలి చైర్మన్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాలకమండలి నియామకం సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం జీవో విడుదల చేసిందని, ఇందులో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీ ఏ సామాజిక తరగతులకు కేటాయించారన్నారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులను ఉల్లంఘించి బీసీ డీ వర్గానికి చెందిన వ్యక్తి శివరాజు యాదవ్‌ను ఏవిధంగా చైర్మన్‌గా నియమిస్తారని ఉన్నతాధికారులను ఆయన ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, సంబంధిత వ్యవసాయశాఖ జిల్లా అధికారి రొటేషన్ పద్ధతిలో బీసీ సామాజిక తరగతికి చెందిన వ్యక్తి చైర్మన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ను అధికార కాంగ్రెస్ పార్టీ వారు తప్పుడు పద్ధతిలో తుంగలో తొక్కడం చూస్తే బీసీఏ సామాజిక తరగతులను అవమానపరిచే విధంగా ఉందన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి శివరాజ్ యాదవ్ నియామకాన్ని రద్దుచేసి బీసీఏ సామాజిక తరగతులకు చెందిన వారిని చైర్మన్‌గా నియమించాలని డిమాండ్‌చేశారు. ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారికి మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ జిల్లా ఇన్‌చార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికు ఫిర్యాదుచేస్తామన్నారు. సమావేశంలో మేదరి మహేంద్ర సంఘం మండల అధ్యక్షులు రేపాల అశోక్, నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు గొల్లపల్లి సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి జంపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ సొసైటీకి దీపపు కందులను బహూకరించిన డా.ఎడ్ల రమేష్

**నర్సంపేట, అక్టోబర్ 20, (ప్రభాతవార్త)**



పట్టణంలోని సంగీత పిల్లల హాస్పిటల్ డా.ఎడ్ల రమేష్ మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ కమిటీ బాధ్యులకు దీపపు కందులను వితరణ చేశారు. మార్కండేయ కాలనీ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. త్వరలో డాక్టర్ ద్వారా నూతనంగా నిర్మించే కాలనీ కార్యాలయానికి సహకరిస్తామని అన్నారు. డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు పెండెం శివానంద్, జడల శ్రీనివాస్, బాల్నె సుభాషన, కూరపాటి మాణిక్యరావు, జడల రాహుల్ పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## అడ్వాన్స్ టెక్నాలజీసెంటర్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

**జనగామ టౌన్, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పదవ తరగతి పాసైన గిరిజన బాలురు, బాలికలు ఐటీఏ ఏటూరునాగారంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో అడ్వాన్స్ టెక్నాలజీసెంటర్‌లో ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నట్లు ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో కోర్సు వివరాలు ఇలా ఉన్నాయి.. పదవ తరగతి అర్హతతో ఒక సంవత్సరం కాలపరిమితితో మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్‌లో 40సీట్లు ఉండగా, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యాన్ ఫాక్చరింగ్ టెక్నీషియన్‌లో 40సీట్లు, ఆర్టిజన్ యుజింగ్ అడ్వాన్స్ టూల్స్‌లో 20సీట్లు ఉన్నాయన్నారు. అదేవిధంగా రెండు సంవత్సరాల కాలపరిమితితో బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్)లో 24సీట్లు, అడ్వాన్సు సీ.యన్.సీ., మిషనింగ్ టెక్నీషియన్ లో 24సీట్లు, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్స్‌లో 24సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం టాటా కంపెనీలో ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయని, ఆసక్తి గల ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పదవ తరగతి పాసైన గిరిజన బాలురు, బాలికలు ఈనెల 23వ తేదీ ఉదయం 9గంటలకు తమ 10వ తరగతి మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, టీసీ తోపాటు ఆధార్ ప్రతులతో గిరిజన భవన్ హన్మకొండలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తెలియచేశారు.

## గిరిజన పట్టభద్రులకు ఉచిత శిక్షణ

**జనగామ టౌన్, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :**



గిరిజన సంక్షేమశాఖ ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో గిరిజన పట్టభద్రులకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించినట్లు డీటీడీఓ ప్రేమకళ, ఏసీఎంఒ శ్రీరాములు కోరారు. గ్రూప్స్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సి), రైల్వేస్, బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్ కంపెనీస్‌లలో శిక్షణ పొందడానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన పట్టభద్రుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌గురించి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 27చివరి తేదీ అని, స్టడీసర్కిల్.సీజీ.జీవి. అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. గతంలో శిక్షణ పొందని గిరిజన విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ పాసైన వారు దీనికి అర్హులు అని పేర్కొన్నారు. స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ తేదీ నవంబరు 3, 2024 నాడు ఉంటుందని, మరిన్ని వివరాలకు 8374417424 / 9441003400 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## వార్డుసభ్యుడిని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

**బచ్చన్నపేట, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :** బచ్చన్నపేట మండలకేంద్రంలోని వార్డుసభ్యుడు కరుణాకర్‌రెడ్డి ప్రమాదవశాత్తు గాయపడగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఆదివారం బచ్చన్నపేట మండలకేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డి గాయపడి విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకుని అతడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



# నర్సంపేట మున్సిపాలిటీలో మా గ్రామాలను విలీనం చేయద్దు

నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మున్సిపాలిటీలో తొమ్మిది గ్రామాలను విలీనం చేయవద్దని బిజెపి పార్టీ జిల్లా యువ నాయకుడు మండ కార్తిక్‌గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నర్సంపేట నుండి నెక్కొండ వెళ్లే మార్గం మధ్యలో రోడ్డుపై శాంతియుత ధర్నాలు నిర్వహించారు. మండలంలోని ముగ్దుంపురం, రాజపల్లె, మహేశ్వరం, ముత్తోజిపేట, రాజుపేట, మాదన్నపేట నాగుర్లపల్లి రాములునాయక్‌తండా, పర్శునాయక్‌తండ, గ్రామ పంచాయతీలను పురపాలకలలో విలీనం చేసేందుకు అధికారులకు ప్రతిపాదనలు పంపించిన విషయమై, నర్సంపేట మున్సిపల్ కమీషనర్ నుంచి మండల పరిషత్ అధికారికి పంపిన ప్రతిపాదన లేఖ, తదితర విషయాలు తెలుసుకున్న జిల్లా బిజెపి పార్టీ నాయకులు మండ కార్తిక్‌గౌడ్ తొమ్మిది గ్రామాల రైతులను, వివిధ పార్టీల అఖిలపక్ష నాయకులతో సంఘీభావం తెలుపుతూ అందరు కలిసి ముగ్దుంపురం గ్రామపంచాయతీ ముందు నిరసన తెలిపి నర్సంపేట నుండి నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారిపై శాంతియుత నిరసన తెలుపుతూ మున్సిపల్ కేంద్రానికి మా




గ్రామాలకు కొద్ది దూరం ఉన్నందున పురపాలికలో మా గ్రామాలను కలుపుతానని అంటున్నారు. కాని ఈ తొమ్మిది గ్రామాల ప్రజలు సుమారు 60 శాతానికిపై బడి వ్యవసాయ ఆధారిత పనిని చేసుకుంటూజీవనం కొనసాగిస్తున్నారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలోని వంద రోజుల పనిని పూర్తిగా వినియోగించుకుంటూ సుమారు మూడు వంతు పనులను మహిళలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ తొమ్మిది గ్రామాలలో గ్రామంలో దాదాపు నిరక్షరాస్యత ఉన్నప్రజలు ఎక్కువ మంది ఉన్నారు. వారికి ఏదైనా గృహ ఆధారిత అవసరాల నిమిత్తం అనుమతులు తీసుకోవాలంటే పురపాలక సంఘం వద్ద వచ్చి వారి సమస్యలను తెలిపేందుకు వారికి అవగాహన తక్కువగా ఉంటుంది. అదేవిధంగా పురపాలక సంఘం ఏర్పడితే వారి ఇంటి పన్నులాంటివి క్రమం తప్పకుండా రుసుం చెల్లించాలంటే గ్రామస్తులకు అంత స్థమత లేని పరిస్థితులని, ఇలాంటి ఎన్నో సమస్యలతో తొమ్మి గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతారు కావున అధికారులు ముఖ్యంగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని నర్సంపేట పురపాలకలో తొమ్మిది గ్రామాలను చేర్చవద్దని చేతులెత్తి వేడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్దుంపురం బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు చాపర్తి బిక్షపతి, బిఆర్ఎస్ మండల నాయకులు పెండ్యాల ప్రభాకర్, చెన్నారావుపేట సొసైటి డైరెక్టర్ ఇస్లావత్ గోపి, రాజపల్లె గ్రామ బిజెపి పార్టీ నాయకులు పోతురాజు కార్తిక్, కృష్ణ, మహేశ్వరం, గ్రామ యువకులు చేరాలు, ప్రదీప్, ముత్తోజిపేట బిజెపి పార్టీ నాయకులు వెంకన్న, దాసరపల్లి గ్రామ యువకులు మేకల రాజేందర్, నాగుర్లపల్లి గ్రామ యువకులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ప్రతిభ ఉన్నప్పటికి గత ప్రభుత్వం మోసం చేసింది

**-న్యాయం చేయాలంటూ కళాకారుడి వేడుకోలు**

చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త



బాల్యం నుండే తాను కళలను నమ్ముకొని కళాకారుడిగా గుర్తింపు లభించిందని అయినప్పటికి గత ప్రభుత్వం తమకు అవకాశం ఇవ్వకుండా మోసం చేసిందని, మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన కళాకారుడు కన్నం సందీప్ అన్నారు. ఈ మేరకు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తాను సామాజిక స్పృహ కలిగి ఉండి తన గలం ద్వారా ఎన్నో రకాల పాటలు ఆలపించానన్నారు. తెలంగాణ ఉద్యమంలో సైతం పార్టీ ప్రచారాలకు సైతం గజ్జెకట్టి దరువుతో పాటలు పాడానన్నారు. తెలంగాణ కళాకారులకు గత ప్రబుత్వం అవకాశాలు ఇచ్చిందన్నారు. అందులో తనకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బిఆర్ఎస్ పార్టీ పాటలు పాడిన వారికే అవకాశం ఇచ్చారన్నారు. దళిత కుటుంబంలో పుట్టి కళలను నమ్ముకొని జీవనం సాగిస్తున్న తనకు న్యాయం జరుగలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తనకు కళాకారుడిగా అవకాశం కల్పించాలని వేడుకున్నారు.

## హనుమాన్ దేవాలయానికి రాణాప్రతాప్ ఆర్థిక సహాయం

నల్లబెల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మండలంలోని బుచ్చిరెడ్డి పల్లె హనుమాన్ దేవాలయానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు దేవాలయ ప్రహారికి ఇటుకను అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం బుచ్చిరెడ్డిపల్లి గ్రామంలోని అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయ నిర్మాణానికి తనవంతు ఆర్థిక సహాయంగా రూపాయలు 14600 రూపాయల ఇటుకలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అంజనేయస్వామి దీవెనలు ఎల్లవేళలా అందరిపై ఉండటంతో పాటు పాడిపంట, వ్యాపార వాణిజ్య రంగాలు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు సాగాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తడుక వినయ్‌గౌడ్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల కోటి, బొగ్గుల రవీందర్, ఈర్ల రవి, గుగులోతు తిరుపతి, మహబూబ్, స్థానికులు వెంకన్న, సుమన్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గేటువాలు గుంతలో కారు తప్పిన ప్రమాదం

చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త



గేటువాలు గుంతలో కారు పడగా ప్రమాదం తప్పిన సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పనినిమిత్తం వరంగల్‌కు చెందిన కొంత మంది యువకులు గురిజాల, గుంటూరుపల్లి మీదుగా గ్రామంలోకి వచ్చారన్నారు. ఈ క్రమంలో స్థానిక పోచమ్మ ఆలయం చెంతనే ప్రధాన రహదారి వెంట ఉన్న గేటువాలు గుంతలో పడిందన్నారు. వాహన వేగం నెమ్మదిగా ఉండటంతో ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదన్నారు. కాగా రోడ్డు చెంతనే ఉన్నటువంటి ఈ గేటువాలు గుంత ప్రమాదకరంగా ఉందని స్థానికులు అంటున్నారు. తెరిచి ఉండటం మూలంగా వాహనం రోడ్డు దిగితే నేరుగా గుంతలోకి పోతుందంటున్నారు. ఇక ద్విచక్ర వాహనాల పరిస్థితి మరింత భయంకరంగా ఉందంటున్నారు. గేటువాలు ప్రమాదకరంగా ఉన్నా ఎవరు పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత గ్రామ పంచాయతీ స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పర్యటక ప్రాంతంగా పాకాల

**-అంతర్జాతీయ పర్యటక అభివృద్ధి ఏజెన్సీతో పాకాలలో ఎమ్మెల్యే పర్యటన**

ఖానాపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోనే పర్యటక ప్రాంతంగా పేరుగాంచిన పాకాల సరస్సును దేశవ్యాప్తంగా పర్యటక ప్రాంతంగా చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ పర్యటక అభివృద్ధి(డీపీఆర్) ఏజెన్సీ బృందం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పాకాల సరస్సు అటవీ ప్రాంతంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రకృతి సిద్ధమైన టూరిజం పార్కుగా పాకాల అభివృద్ధి చెందబోతుందన్నారు. త్వరలోనే సర్వాంగ సుందరంగా పాకాల మారనున్నట్లు తెలుస్తోంది. కాకతీయుల కాలంలో నిర్మించిన పాకాల సరస్సును అన్ని విధాలుగా అభివృద్ధి చెంది దేశవ్యాప్తంగా పర్యటకులు వచ్చే విధంగా సరస్సు పరిసర ప్రాంతాలను తీర్చిదిద్దుతామన్నారు. ఎంతో ఆహ్లాదకరంగా ఉండే వాతావరణంలో పాకాల సరస్సు ఉండటం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యమేనని అన్నారు. అంతర్జాతీయ పర్యటక కేంద్రంగా రూపకల్పన చేయడానికి డీపీఆర్ ఏజెన్సీ బృందాన్ని తీసుకుపోవడం జరిగిందని అత్యంత తక్కువ సమయంలోనే దీనిని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. గుండం చెరువు శివాలయం, గుండం సరస్సు పార్కింగ్ పాయింట్, జంతు ప్రదర్శన శాలవంటివి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.



## విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మిద్దాం

**-అరుణోదయ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో వక్తల పిలుపు**

నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త

సామ్రాజ్యవాద పెట్టుబడిదారి భూస్వామ్య సాంస్కృతికి వ్యతిరేకంగా విప్లవ సంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలని అరుణోదయ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో వక్తలు పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని రాయల రమేష్‌నగర్‌లో సిటిజన్ క్లబ్‌లో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సంఘం అధ్యక్షులు పి.వేణు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవ సాంస్కృతిక ఉద్యమం కొరకు పోరాడి అమరులైన అందరికి జోహార్లు తెలిపారు. దేశంలో పెరుగుతున్న హిందూ బ్రాహ్మణీయ ఫాసిస్టు భూస్వామ్య సంస్కృతి హెచ్చరిల్లుతోందని దీనికి ప్రత్యామ్నాయంగా శ్రామికవర్గ సంస్కృతి సాహిత్యం కళలు సాంస్కృతిక ఉద్యమాలు నిర్మాణం చేయడమే మన ముందున్న కార్యవ్యమని అభిప్రాయపడ్డారు. గాయకులు ఆలపించిన విప్లవ గీతాలు నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. సభకు ముందుగా నర్సంపేట బస్టాండు సెంటర్ నుండి అంగడి సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు వందలాది మంది అరుణోదయ కళాకారులు గొంగడిలు వేసుకొని డప్పు వాయిద్యాలతో కొలాటాలు వేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ రాష్ట్ర నాయకులు కే.గోవర్ధన్, అరుణోదయ రాష్ట్ర అద్యక్షులు నాగన్న, ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి జాలన్న, ఆహ్వాన సంఘం అధ్యక్షులు డా.జగదీష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, ప్రముఖ కవి, రచయిత యోచన, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుకంటి రాజేందర్, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి అనురాధ, అరుణోదయ నాయకులు తారాచంద్, శ్రీశైలం, టిపిటిఎఫ్ జిల్లా నాయకులు మహ్మద్ అలీ, న్యూడెమొక్రసీ నాయకులు బండి కోటేశ్వరరావు, ఎమ్మార్పిఎస్ ఎతాయకులు కల్లపెల్లి ప్రణయ్‌దీప్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేత పై బీఆర్ఎస్ పార్టీ మహాధర్నా



*టేకుమట్ల, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా ఎగవేత పై ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రైతుబంధు రూ. 15000 ఇస్తానని చెప్పి, రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాళ్ల నిజ స్వరూపం బయటపడిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి మండిపడ్డారు. రైతు పక్షపాత పార్టీ, రైతులకు మేలు చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది బిఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఉపాధ్యక్షులు బొడ్డు సదానందం మాజీ ఎంపిటిసిలు ఆది సునిత రఘు, పోతనవేణి ఐలయ్య, పింగిలి వెరబేశ్వర్లు రెడ్డి, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్, బిల్లకంటి ఉమేందర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పొన్నం చంద్రయ్య గౌడ్, నల్లబెల్లి రవీందర్, మారం లింగారెడ్డి, పేరికారి నర్సింగరావు, కొండ్ర ఓదేలు, గువ్వాడి శివ, మహేందర్, అఫ్జల్, నిమ్మల స్వామి , అక్రమ్, నేరెళ్ల రామకృష్ణ గౌడ్, పసరగొండ లక్ష్మణ్ జంగంపల్లి సారయ్య, మేకల తిరుపతి, దాసరపు నాగరాజు, కట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**-భూపాలపల్లి ఎస్ఐ దాసరి సుధాకర్**

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండల అడవి గ్రామాలైన దూదేకులపల్లి గ్రామ శివారులో ఉన్న గుత్తి కోయగూడెంలో ఆదివారం తెల్లవారుజామున భూపాలపల్లి పోలీసు సీఐ డి నరేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. భూపాలపల్లి ఎస్ఐ దాసరి సుధాకర్ మాట్లాడుతూ సివిల్ మరియు స్పెషల్ పార్టీ బృందాలు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి గుత్తి కోయ ప్రజల సాధక బాధకాలను తెలుసుకోవడం జరుగుతుందని, ఎవరైనా అనుమానస్పదంగా గుర్తు తెలియని వ్యక్తి కొత్తగా కనిపించినట్లయితే పోలీసులకు సమాచారం అందజేయాలని, మావోయిస్టులకు మావోయిస్టు భావజాలానికి కాలం చెల్లిందని వారికి ఎవరైనా సహకరించిన ఎవరైనా సహకరించినట్లు తెలిసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యఉ తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

*మల్హర్‌రావు, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలో గల చిగురుపల్లి గ్రామంలో కుర్రి రవితేజ అనే యువకుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ కథనం ప్రకారం కుర్రి రవితేజ(20) అనే యువకుడు పెద్దపేట గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుందామని ఈనెల 5న ఇంటికి తీసుకొని వచ్చాడు. దీంతో గ్రామంలో ఉండే అమ్మాయి బంధువులు దాడి చేయడంతో అవమానం భరించలేక భయంతో రవితేజ గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని భూపాలపల్లి ఆస్పత్రిల్లో చికిత్స చేయించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం తరలించి చికిత్స అందించారు. చికిత్స అందించిన ప్రయోజనం లేదని వైద్యులు తెలుపడంతో ఈ నెల 19న రవితేజను ఇంటికి తీసుకచ్చారు. కాగా ఇంటి తీసుకవచ్చిన కొద్ది సేపటికి అతను మరణించినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుని తండ్రి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## ముదిరాజ్ మహాసభ యువత విభాగం ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్ ముదిరాజ్

*గణపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



భూపాలపల్లి యూత్ ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్ ముదిరాజ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యువత విభాగం అధ్యక్షులు పందుగ బాలు ముదిరాజ్ ఆదివారం నియామక పత్రం అందజేశారు. జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు జోరుక సదయ్య ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ హాజరయ్యారు. ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్ ముదిరాజ్‌ను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రదీప్ ముదిరాజ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టరన బండా ప్రకాష్ ముదిరాజ్‌క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అప్పజెప్పిన ఈ బాధ్యతలకు పూర్తిగా న్యాయం చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుకా సదయ్య ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు చాడ కిష్ట స్వామి ముదిరాజ్, మత్స్యశాఖ జిల్లా చీఫ్ ప్రమోటర్ చేలుకల పాణి ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి ఉపాధ్యక్షులు జోడు శ్రీను, సాద మల్లయ్య, గణపురం మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల ఆనంద్ జిల్లా యూత్ అధ్యక్షులు మారబోయిన ధనుంజయ్ ప్రధాన కార్యదర్శి పిట్టల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

*భూపాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఆత్మీయ సమ్మేళనం హైదారాబాద్‌లోని షామీర్పేట్ మండలం తూముకుంటలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి భారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు తరలివచ్చినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆ సంఘం అధ్యక్షులు పోలు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ సమ్మేళనంను నిర్వహించుకొని విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ కోసం రాష్ట్ర స్థాయి అడా కమిటిని ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి అడా కమిటీ కన్వీనర్‌గా రాజ్ కుమార్ కన్వీనర్లుగా రాజు, పరుశురాం, సుమన్, కళ్యాణిలతో పాటు, 32 జిల్లాల నుంచి జిల్లా కమిటీ బాధ్యులను కోకన్వీనర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు హోలు ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# రైతులకు వానకాలం రైతుబంధు నిధులు విడుదల చేయాలి

**-మండల పార్టీ అధ్యక్షులు**

**మోతె కర్ణాకర్ రెడ్డి**

**-గణపురం ప్రధాన రహదారిపై**

**బిఆర్ఎస్ నిరసన**

*గణపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వానాకాలం రైతు బంధు నిధులు విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహా రావు మాట్లాడుతూ...ప్రభుత్వం రాష్ట్ర రైతులకు శాపంగా మారిందని, రైతులకు రుణాలు మాఫీ చేయడంలో ప్రభుత్వము పూర్తిగా విఫలమైందని, తాజాగా రైతుబంధు విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాక్యాలు రైతులను నట్టేట ముంచే విధంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు వానాకాలం పంట రైతు బంధు నిధులు విడుదల చేయాలని, రైతులకు ఋణమాఫీ 100% పూర్తిచేయాలని,లేని పక్షంలో రైతుల పక్షాన నిలిచి పెద్ద ఎత్తున పోరాటం ఉదృతం చేస్తామని, గ్రామాల్లో ఎమ్మెల్యేలని తిరగనివ్వమని, త్వరలో ఎమ్మెల్యేల క్యాంప్ కారాయలయం ముట్టడి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ సొసైటి అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచెంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు నడిపెల్లి మధుసూదనన రావు, తోట మానస శ్రీనివాస్, పోతుల ఆగమ్మ, చెరుకు కుమారస్వామి, రామంచ భద్రయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు మేకల రజిత, గ్రామ శాఖ అధ్యక్షులు వైనాల వెంకటేష్, ఎలబోయిన భద్రయ్య, చౌదరి రామయ్య, అల్లూరి శ్రీనివాస్, దేవిశెట్టి రామనరసింహ రావు, గాదె శేఖర్, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, డా. జన్నయ్య, లింగయ్య, పిన్నింటి శ్రీనివాసన రావు, శ్రీను, బోట్ల స్వామి, అమ్మరాజు తిరుపతి, కోడారి ఓదెలు, పోతుల విజేందర్, బొబ్బాల సాంబయ్య, గండు శ్రీధర్, వీరస్వామి, ఈర్ల సారయ్య, మార్త సుధాకర్, చెల్పూర్ మాజీ ఉప సర్పంచ్ రజియా యూత్ నాయకులు, కేటీఆర్ సేనా నాయకులు వీసం భరత్ రెడ్డి, పినింటి మనిదీప్ రావు, కక్ర ప్రవీణ్, విష్ణు, పాలకుర్తి సుభాష్, విజయ్ భాస్కర్, వాజిద్, అభి, యాకు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంకు దెబ్బతిన్న వరి పంట

*మహాముత్తారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



మహాముత్తా రం మండలంలోని గాలి వానతో కురిసిన వానతో పంట నేలమట్టమైంది. శనివారం రాత్రి భారీ వర్షం రావడంతో చేతికి అందె పంట నెలమట్టమైందని రైతులు వాపోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షంతో నట్టేట ముంచిందని రైతులు వపోయారు. సంబంధిత అధికారులు పంట నష్టము అంచనా వేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వంను కోరారు.

# రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్

**- ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**-ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే**

*మహబూబాబాద్,అక్టోబర్20,ప్రభాతవార్త:*

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటిలు, హామిలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామిలను విస్మరించారని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఆరోపించారు. ఆదివారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామిని సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. రైతు భరోసా పేరుత రైతులను నట్టెట ముంచారన్నారు. అన్నంపెట్టే రైతన్నకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పోరాటం ఆగదన్నారు. ఏ సర్వేలు చేసి మెనిఫెస్టోలో



హామిలు ఇచ్చారు ఇప్పుడు సర్వేల పేరుతో కాలయాపన చేయడం దుర్మార్గం అన్నారు. రైతులకు సకాలంలో రైతు భరోసా అందకపోవడంతో వారు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్థులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి వందరోజుల్లోనే హామిలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామిని అమలు చేయలేద న్నారు. వర్షాకాలం పూర్తి అయినా నేటి వరకు రైతులకు రైతుభరోసా డబ్బులు వేయకపోవడం దారుణమ న్నారు. మోసపూరిత హామిలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ది చెబుతా రని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాపార్టీ అధ్యక్షురాలు గైర్హాజరు కావడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్లు ఫరీద్, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు పాషా, మార్నేని కిరణ్, రఘు, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## వరధ బాధితులకు అందని నష్టపరిహారం

**-అధికారుల నిర్లక్ష్యం వలన సాయం అందని బాధితులు**

**-సిపిఎం కురవి గ్రామ కార్యదర్శి కృష్ణయ్య**

*కురవి,అక్టోబర్20,ప్రభాతవార్త:*



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోయారని సిపిఎం కురవి గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వరద బాధితుల పరామర్శకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చిన సందర్భంలో నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లిస్తామని హామి ఇచ్చారు. దీంతో ప్రజలకు తమకు సిఎం సహాయం కొంతైన ఆసరా అవుతుందని అంతా భావించగా స్థానిక అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించకుండా, బాధితుల వివరాలు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుండి అందాల్సిన సాయం కోసం బాధితులు ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొందని వారు అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి క్షేత్రస్థాయిలో సందర్శించి వరధ బాధితులకు నష్టపరిహారం అందించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టిన కాంగ్రెస్

**-నేటి వరకు రైతుభరోసా ఇవ్వని ప్రభుత్వం**

**-బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్**

*బయ్యారం,అక్టోబర్20,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా అన్నం పెట్టే రైతన్నలకు సున్నం పెట్టిందని బిఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు ఆదివారం రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు సకాలంలో రైతుభరోసా అందించి రైతులకు ఆదుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటిలు, రైతు భరోసా పేరుతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామిలను పూర్తిగా విస్మరించారన్నారు. ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తి అయినా నేటి వరకు ఏ ఒక్క హామిని సక్రమంగా అమలు చేయాలని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్దిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, మురళీకృష్ణ, సత్యనారాయణ, రాజేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, ఉదయ్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేటవెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో 108కేజీల పులిహోర ప్రసాదం వితరణం

*గార్ల, అక్టోబర్20 ప్రభాతవార్త:*

మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపాన కోరుకున్న భక్తులకు కొంగుబంగార ంగా స్వయంభూగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారి ఆలయం ఆవరణంలో మండల ఆర్యవైశ్యసంఘం ఆద్వర్యంలో 108కేజీల పులిహోర ప్రసాదంను భక్తులకు పంపిణి చేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వరోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తెప్పోత్సవంను తిలకించడానికి వచ్చిన భక్తుల కోసం ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో పులిహోర ప్రసాద పంపిణి జరిగింది. ఆర్యవైశ్యసంఘం పెద్దలు పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం వేణుగోపాల్, వేమిశెట్టి శ్రీనివాస్, పుల్లఖండం కనకశేఖరం, కొదుమూరి రాకేష్, చారుగుల్ల రవి, ఒబిలిశెట్టి లక్ష్మీ నరసింహరావు, ఒబిలిశెట్టి సత్యనారాయణ, అత్తులూరి భాస్కర్, పుల్లఖండం సతీష్, తదితరులున్నారు.



## కేంద్రప్రభుత్వంపై సిపిఎం పోరాటాలు సాగించాలి

*గార్ల, అక్టోబర్20 ప్రభాతవార్త:*



ప్రజల అవసరాల అనుగుణంగా సంక్షేమపథకాలు అమలు చేయకుండా పేదప్రజలను దోచి బడాబాబులకు దారదత్తం చేస్తున్న బిజెపి కేంద్రప్రభుత్వంపై సిపిఎం శ్రేణులు పోరాటాలు సాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మండల పరిధి పినిరెడ్డిగూడెంలో జరిగిన సిపిఎం శాఖ 10వ మహసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బిజెపి కేంద్రంలోకి అధికారంలోకి వచ్చాక అభ్యుదయ వాదులు, రచయితలు, ప్రశ్నించే వారిపట్ల దాఢులు జరుగుతున్నాయని, కార్మికులు, అణగారిన ప్రజలకు ఒరిగింది ఏమిలేదని స్పష్టం చేశారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను నియంత్రణ చేయడంలో బిజెపి, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనాయని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ప్రజలకు ఇచ్చిన హమీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎకపక్షంగా ఏర్పాటు చేస్తున్న ఇంధిరమ్మ కమిటిలతో అర్హులైన లబ్దిదారులకు అన్యాయం జరగబోతుందని అలా కాకుండా అన్ని రాజకీయపార్టీలను కలుపుకొని పోతు ఇంధిరమ్మ కమిటిలు ఏర్పాటు చేయాలని సూచించారు. వంగూరి ముత్తయ్య, మదార్ ప్రాంగనంలో బాల, సీతారాం అద్యక్షకార్యవర్గం అద్యక్షతన ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సినియర్ నాయకులు కందునూరి ఈశ్వరలింగం, దాసరి వెంకటయ్య, అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, ఇమ్మడి గోవిందు, చింతమౌనిక, సిఐటియు నాయకులు సిహెచ్ కొండల్‌రావు, ఎస్.నాగరాజు, మాజీఎంపిటిసి వంగూరిపద్మ, సభ్యులు వీరభద్రం, కొండయ్య, శ్రీనివాస్, సురేష్, ఝాన్సి, కార్యకర్తలు, తదితరులున్నారు.

## ఆలయం గుట్టపైకి సీసీ రోడ్డు నిర్మాణం

*చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని కోనాపురం గ్రామంలో ఉన్నటువంటి శ్రీలక్ష్మినరసింహస్వామి దేవస్థానం గుట్టుపైకి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. గ్రామం మీదుగా వెళ్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు కేపీఆర్ కన్‌స్ట్రక్షన్స్ యజమాని కందుల ప్రభాకర్‌రెడ్డి చేపట్టాడు అలాగే ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మించాలంటూ గ్రామస్తులు ఆయనతో విన్నతవించుకున్నారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం మెయిన్ రోడ్డు దర్వాజా నుండి లక్ష్మినరసింహస్వామి దేవాలయంపైన సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. కాగా ఆలయం అభివృద్ధికి సహకరించిన దాతకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వెల్దే సారంగం, మండల నరసింహారావు, ఆవుల రాములు, కళ్లెపు శేఖర్, ఎడ్ల కుమార్‌రెడ్డి, బోనాల భద్రయ్య, చిలువేరు రంగారావు, ఎర్ర రాజు, ఆలయ అర్చకులు కశివోజుల శివకృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## ప్రకాష్‌రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*మహబూబాబాద్,అక్టోబర్20,ప్రభాతవార్త:*



జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ దేవారం ప్రకాష్‌రెడ్డి ఇటీవల హైద్రాబాద్‌లోని యశోద హాస్పటల్‌లో హార్ట్ సర్జరి చేసుకొని విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో జంగిలిగొండ గ్రామానికి వెళ్లి ప్రకాష్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మానుకోట వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు, పట్టణ ఒబిసి సెల్ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, శంకర్‌నాయక్, నరేష్, రామచంద్రు, శివయాదవ్, గఫూర్, ఐలయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌పై దాడి హేయమైన చర్య

**-బాధ్యులను కఠినంగా శిక్షించాలి**

**-బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి**

*బయ్యారం,అక్టోబర్20,ప్రభాతవార్త:*



ప్రజలకు ప్రభుత్వానికి మద్య వారదిగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారంలో ముందు వరుసలో ఉన్న జర్నలిస్టులపై దాడులు మంచి పద్దతి కాదని ఇది హేయమైన చర్య అని బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ఇల్లందు మండలంలో ఆదాబ్ హైద్రాబాద్ దినపత్రిక రిపోర్టర్‌గా పనిచేస్తున్న నిట్ట సుదర్శన్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే దుండగులను అదుపులోకి తీసుకొని చట్టరిత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో విలేఖరులపై కేసులు పెట్టి అవినీతిని ప్రశ్నించే గొంతును నొక్కెస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## నేను మాట్లాడింది..

# ప్రోటోకాల్, ఇందిరమ్మ కమిటీల గురించి : బ్లాక్ కాంగ్రెస్

**వక్రీకరంచి తెలివిగా ఎమ్మెల్యేపైకి తోసేశారు**

**మాకు వర్గాలు లేవ్,పార్టీకోసం పనిచేస్తాం**



*నెల్లికుదురు,అక్టోబర్ 20, ప్రభాతవార్త*

నేను గత సమావేశంలో మాట్లాడింది కేవలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షనిగా నాకు ప్రోటోకాల్ ఇవ్వడం దక్కడం లేదని,ఇందిరమ్మ కమిటీల్లో కనీసం మాకు తెలియకుండా కమిటీలు ఏలా వేస్తారనే విషయాల గురించి మాట్లాడితే,దానిని వక్రీకరంచి తెలివిగా నేను ఎమ్మెల్యే డా.మురళినాయక్‌ను ఏమో అన్నట్లు, పనిగట్టుకుని తెల్లారి ప్రెస్‌మీట్ పెట్టి నాపై అవాక్కులు, చెవాక్కులు మాట్లాడినందున నేను నేడు మరొసారి విలేకరుల సమావేశంలో మాట్లాడాల్సి వస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో విలేకరులతో ఆదివారం ప్రెస్‌మీట్‌కు సంబందించిన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నేను వేరె పార్టీకి పనిచేశానని నాపై ఆరోపించారని నేను కాంగ్రెస్ పార్టీకి తప్ప మరోపార్టీకి పనిచేయడం నారక్తంలో లేదన్నారు.నేను ఏపార్టీకి పనిచేశానో నాపై ఆరోపనలు చేసిన వారు చూపించాలని,నేను ప్రమాణం చేయడానికి సిద్దంగా ఉన్నానని,చూపించడానికి సిద్దంగా ఉన్నారా అని సవాల్ విసిరారు,నేను ప్రోటోకాల్ గురించి మాట్లాడితే మీరు పెత్తనం ఇచ్చామన్నారు,మీరు పెత్తనం ఇచ్చేది ఎంది,జనంలో కాంగ్రెస్‌పార్టీకి కార్యకర్తగా పనిచేసుకుంటూ పొతే పెత్తనం అదే వస్తుందని,మీరు పెద్దవారే 30ఎండ్లుగా సీనియర్ నాయకునిగా అనుభవం ఉందని చెప్పుతున్నారు కదా..! అనుభవం ఉంటే ప్రోటోకాల్ గురించి తెలియదా అని ప్రశ్నించారు? మరోనాయకులు మీమ్మల్నీ రాళ్ళతో,చెప్పుల్తో కొడతామంటాడు, కర్రుకాల్చి వాతపెడ్తామంటారు,మీరు చెప్పింది కరక్టె, ఐతే మీరు రడిగా ఉండండి,ఎవ్వరి వద్దనైనా పనిచేసి డబ్బులు తీసుకుంటెనో, పదిమంది చేయాల్సిన కాంట్రాక్టులు పనులు చేసి లబ్ది పొందుతెనో అదే జరుగుతుందని,అరె పనులన్నీ మీరు చేసుకుంటూ మమ్మల్నీ మాటలంటే ఎట్లా,నాకు ఏ కాంట్రాక్టులు అవసరం లేదు,నేను ఎప్పుడు కాంట్రాక్టు చేయను,పదిమందికోసం పనిచేస్తా,ప్రజలకోసం పోరాతా మని శపధం చేశారు.నేడు గత ఐదెండ్లుగా పార్టీ ఏ కార్యక్రమం చేసినా ఖర్చులు భరిస్తు కార్యక్రమాలు చేస్తువచ్చామన్నారు.పార్టీ కష్టాలో ఉన్నప్పుడు షాపుల్లో ఉన్న వ్యక్తులు ఇప్పుడు నేనే మంత్రి అన్నట్లు ఎమ్మెల్యేకు పార్టీకోసం పనిచేసె వ్యక్తులపై లెనిపోని మాటలు చెప్తు వర్గాలను తయారుచేస్తుంది మీరు అని ఆగ్రహాం వ్యక్తం చేశారు.వందలాధి కారులు ఏసుకుని పోయి పార్టీలో చేరినా అని చెప్తున్న బాలాజీ నాయక్‌ను ఎవ్వరు పట్టించుకోకాపోతే, అనాడు నిన్ను పిసిసి అద్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డితో చెప్పించి పార్టీ కండువ కప్పించింది నేను కాద అని గుర్తు చేశారు.మరో వ్యక్తి ఎంపిటీసిగా నిలపడితే నావద్ద రూ.2లక్షలు తీసుకుని కాంగ్రెస్ పార్టీని వీడి నీస్వార్ధం కోసం వైస్ఎంపిపి పదవికోసం బిఅర్ఎస్‌లోకి పోయిన వ్యక్తి కూడ నాగురించి మాట్లాడటం హాస్యస్పదం అన్నారు.ఎమ్మెల్యే డా.మురళి నాయక్ సౌమ్యుడు,మృదుస్వభావి అయనకు లెనివి,పోనివి మాటలు చెప్పి పార్టీని వర్గాలు చేయకండా,ఎమ్మెల్యే అందర్ని గుర్తించేలా,అందరికి పనిచేసేలా సలహాలు ఇవ్వండన్నారు. అయ్య ఎమ్మెల్యేగాను మేము కాంగ్రెస్ పార్టీ మనుషులం,మీ మనసులం, మేము ఏమైనా తప్పు చేస్తె మమ్మల్నీ పిలువండి మాట్లాడండి,లేదా ఇది చేశారని అనండి,మేము పార్టీ అధికారంలో లెనప్పడి నుండి ఖర్చులను భరించి పార్టీని మండలంలో మీమ్మల్ని గెలిపించి అధికారంలోకి తీసుకొచ్చాం,ప్రోటోకాల్‌కు గౌరవం ఇవ్వండని ఇప్పటికి అడుగుతున్నాం,అందరిని సమానంగా చూడండి,అందరం కలిసి పార్టీని,పార్టీలోకి కార్యకర్తలు,ప్రజల సంక్షేమం కోసం పాటుపడుదామని, మీరు మా ఎమ్మెల్యేగారే, మేము మీ కార్యకర్తలవే, ప్రజలకోసం పార్టీలో వివిద పనుల నిమిత్తం కాంగ్రెస్ పార్టీలోని మీరు,మీలాంటి పెద్దనాయకులను అసవరం తీసుకుని ప్రజలకు పనిచేయాల్సిన బాద్యత నాయకులపై ఉందని,మీరు చెప్పుడు మాటలు వినకుండా, మీరు పార్టీలో కష్టించే వారిని గుర్తించండి,మేము ఎల్లవేళల పార్టీకోసం పనిచేయడానికి ఉన్నామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,వివిద గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎల్ఎచ్ఎపిస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డ ఎమ్మెలే డా.మురళినాయక్‌ను మాటలు

**అంటే గిరిజనులుగా మేము**

**ఉరుకుంటామా ?**

**మాటలను వక్రీకరంచి తప్పుదొవ**

**పట్టిస్తున్నారు : ఎల్ఎచ్‌పిఎస్**



*నెల్లికుదురు,అక్టోబర్ 20, ప్రభాతవార్త*

మానుకోట గిరిజన ముద్దుబిడ్డ ఎమ్మెలే డా.మురళినాయక్‌ను మాటలు అంటే గిరిజనులుగా మేము ఉరుకుంటామా..! మేము గిరిజనులమే కదా..ప్రెస్‌మీట్లో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యాదవరెడ్డి అన్నదొక్కటైతే అమాటలను వక్రీకరించి,ఎమ్మెల్యేతో ఇతర నాయకులు కలువకుండా చేయడానికి మా గిరిజన నాయకునితోపాటు అగ్రవర్ణాల నాయకులు పన్నిన పన్నాగమే ఈ తతంగమని దీనిని ఎల్ఎచ్‌పిఎస్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఎల్ఎచ్‌పిఎస్ మండల అద్యక్షులు జాటోతు వీరన్ననాయక్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరులతో ఎల్ఎచ్‌పిఎస్, ఎస్టీసెల్ నాయకులు కిషన్‌నాయక్, లక్ష్మన్‌నాయక్,జాదు నాయక్, సుందర్‌నా యక్‌లతోపాటు పలువురు నాయకులతో కలిసి మాట్లాడుతూ... బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యాదవరెడ్డి పెట్టిన ప్రెస్‌మీట్లో, సిఎంఅర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రత్యక్షంగా మేము ఉన్నామని, మా గిరిజన నాయకుడని చెప్పుకునే నాయకుడే మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన గిరిజనులంతా ఎమ్మెల్యేకు దగ్గరకాకుండా ఎమ్మెల్యేకు దగ్గరగా ఉంటూ లేనివి,పోనివి వారు అట్లా,వీరు ఇట్లా అని చెప్పుకుంటూ ఎమ్మెల్యేకు గిరిజనులకు దూరం చేస్తున్నారని,మీమంతా ఎలక్షన్లో ఎమ్మెల్యేకోసం రాత్రి,పగలు కష్టపడి పనిచేసివాల్లమన్నారు.ఇక అగ్రవర్ణాల నాయకులు ఇద్దరు ఎమ్మెల్యే సార్ వీరు వారిని కలిశారు,బొకెలు ఇచ్చారు.మీ భర్తుడేకు రమ్మంటే రాకుండా సిఎంఅర్ఎఫ్ చెక్కుకోసం వచ్చారని చాడీలు చెప్పుకుంటూ,మా ఎమ్మెల్యే వద్దకు మమ్మల్ని మాట్లాడకుంటా అడ్డుకుంటూ వర్గాలు చేస్తున్నారనేది నిజం అన్నారు.అయ్య ఎమ్మెల్యేగారు ఇప్పటికైన నిజా,నిజాలను గ్రహించి పార్టీలోని అందర్ని మీ మనుషులుగా,కాంగ్రెస్ పార్టీ సేవకులుగా గుర్తించి,వర్గాలు లేకుండా చూడండని ఎల్ఎచ్‌పిఎస్ పక్షాన తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఎల్ఎచ్‌పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

*నర్సింహులపేట,అక్టోబర్ 20, ప్రభాతవార్త*

తాటిచెట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మికసంఘం రాష్ట్రకార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో అసంఘం నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని జయపురం గ్రామంలో తాటిచెట్లను తొలగించిన కందుల దామోదర్‌రెడ్డి ఏలాంటి సమాచారం లేకుండా తొలగించారని,దీనితో తాటి వృత్తిని నమ్ముకుని



జీవిస్తున్న గౌడ కులస్తులు రొడ్డున పడాల్సి వస్తుందని, కులస్దులకు తెలియకుండా చెట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అద్యక్షులు దొనికెన రామన్న పటేల్ గౌడ్,మెరుగు క్రిష్ణ, ఏకాంబరం, శ్రీను, శేఖర్, వీరన్న,ం ౕవి, మల్లయ్య పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రుణమాఫీ,రైతు బంధు రావలంటే కేసిఅర్ రావాలి : బిఆర్ఎస్

*నెల్లికుదురు,అక్టోబర్ 20, ప్రభాతవార్త*



రైతులకు రుణమాఫీ,రైతు బంధు రావలంటే తెలంగాణ రాష్ట్రానికి తిరిగి ముఖ్యమంత్రి కేసిఅర్ రావాల్సిందేనని బిఅర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,మాజీ మేఖపోతుల జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు డిమాండ్ చేశారు.ఆదివారం రైతు బంధు,పూర్తి స్దాయిలో రుణమాఫీని చేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పలు నినాదాలతో ర్యాలీ నిర్వహించి,ధర్నా కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో బాగంగా రైతు బంధు,రుణమాఫీ,పెన్షన్లు పెంచుతామని,మహిళలకు 25వందలు ఇస్తామని ఇలా ఒకటేమిటీ అమలు చేయలేని హామీలను ప్రజలకు ఇచ్చి నేడు కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు.వెంటనే రైతులకు ఎకరాకి రూ.15వేల రైతు బంధు,రూ.2లక్షల రుణమాఫీ చేయాలని లేని పక్షంలో రైతులను సమికరించి ధర్నాలు,రాస్తారోఖోలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు బందు మాజీ రైతు మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న, నాయకులు బత్తిని అనీల్,నల్లాని నవీన్‌రావు,ఆకుల జగ్గయ్య, కొమ్ము అనీల్,బొజ్యా నాయక్,పులి రామచంద్రు, ఆదిరెడ్డి,పెరుమాండ్ల ఉపేందర్,ఎచ్ అశ్వీన్,సలుగు శ్రీనివాస్‌లతోపాటు పలువురు రైతులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాయ మాటలు,420 హామీలతో ప్రజలను మోసం : మాజీ ఎమ్మెల్యే

*నెల్లికుదురు,అక్టోబర్ 20, ప్రభాతవార్త*

ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు,ఆమలు కానీ 420 హామీలను ప్రజలకు ఇచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజల్లో మిగిలిపోతారని,కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పె రోజులు దగ్గర్లొనే ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు.ఆదివారం రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు,పూర్తి స్దాయిలో రుణమాఫీ చేయలేదని బిఅర్ఎస్ పార్టీ చేపట్టిన ధర్నా కార్యక్రమానికి విచ్చేయగా,అనంతరం మాట్లాడుతూ... అబాద్దాలు,మోస పూరిత మాటాలు మాట్లాడారు,అన్నంపెట్టె రైతులకు ఎకరాకి రూ.15వేలు ఇస్తామని,మహిళలకు 25వందలు ఇస్తామని,తులం బంగారు ఇస్తామని ఏమి ఇవ్వకుండా మోసం చేసి రైతులను ఎడిపిస్తున్నారన్నారు.ఎద్దు ఎడ్చిన వ్యవసాయం,రైతును మోసం చేసిన ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందన్నారు.ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీకి సిగ్గు,లజ్జా ఉంటే ప్రజలకు 6హామీలను అమలు చేయండి,మా ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ,రైతు బంధు,24గంటల విద్యుత్ ఇచ్చి రైతులను రాజుగా చేశాం,రాబొవు రోజుల్లో ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వాన్ని నలిదీస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,మాజీ జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,గుండా వెంకన్న,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,కొమ్ము అనీల్, బత్తిని అనీల్,బొజ్యానాయక్,జయపాల్‌రెడ్డి,బీముడు,ఎచ్ అశ్వీన్, వీరభద్రం, పులి రామచంద్రు,పెరుమాండ్ల ఉపేందర్,మదార్,సలుగు శ్రీనివాస్‌లతోపాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# గిరిజనేతరుల సమావేశంలో తీర్మానం

### గిరిజనేతరుల సమావేశంలో తీర్మానం
### బెదిరిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు
### కత్తి స్వామి కన్వీనర్‌గా కమిటీ ఏర్పాటు

*గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గూడూరులో అభివృద్ధికి విఘాతం కలిగించే విధంగా ఉన్న 1/70 చట్టాన్ని ఇక్కడ ఎత్తివేయాలని మండలానికి చెందిన పలువురు గిరిజనేతరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈమేరకు ఆదివారం గూడూరులోని మహేశ్వర గార్డెన్స్‌లో సమావేశమైన గిరిజనేతరులు ఈ అంశంపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం సమావేశ వివరాలను గిరిజనేతర నాయకులు విలేకరులకు వెల్లడించారు. మండలంలో శాంతియుతంగా స్నేహభావంతో నివసిస్తున్న గిరిజన, గిరిజనేతరుల మధ్య గొడవలు సృష్టించేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని, ఏకంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గూడూరులో ఇళ్ల నిర్మించుకున్న వారిలో కొంతమంది గిరిజన, గిరిజనేతరులపై ఇద్దరు వ్యక్తులు తాజాగా అధికారులకు ఫిర్యాదు చేసిన క్రమంలో దీనిపై భవిశ్యత్తు కార్యాచరణ రూపొందించుకునేందుకు గిరిజనేతర ముఖ్యులతో ఆదివారం సమావేశం కావడం జరిగిందని, దీనికి మద్దతుగా కొందరు గిరిజనులు కూడా సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. గూడూరును కొన్ని గ్రామాలతో కలిపి గతంలో కొందరు పెద్దలు ఏజెన్సీ మండలంగా ఏర్పాటు చేయించారని దీని వల్ల ఇప్పుడు తాము అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు. తమకు, తమ గ్రామాభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 1/70 యాక్టును ఎత్తివేసి గూడూరును ఏజెన్సీ గ్రామాల జాబితా నుండి తొలిగించాలని డిమాండ్ చేసారు. దీని విశయంలో భవిశ్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు గూడూరుకు చెందిన మాజీ ఎంపిటిసి కత్తి స్వామి కన్వీనర్‌గా ఒక కమిటీని ఏర్పాటు చేసారు. గూడూరు ఏజెన్సీ గ్రామంగా ఉండడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులపై అవగాహన కలిగించి అందరినీ ఒక వేదికపైకి తెచ్చేందుకు ఈనెల 27న పెద్దెత్తున సభ నిర్వహించి శాంతియుతంగా తమ డిమాండ్లను సాధించుకోవాలని ప్రాథమికంగా తీర్మానించినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. సమావేశానంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలివెళ్లిన వీరంతా స్థానికంగా ఏజెన్సీ చట్టాల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ మూకుమ్మడిగా సిఐ బాబురావుకు, ఎస్ఐ గిరిధర్‌రెడ్డికి ఫిర్యాదు పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ కత్తి స్వామితో పాటు పలువురు కో కన్వీనర్లు పాల్గొన్నారు.




## గూడూరులో బిఆర్ఎస్ రాస్తారోకో

*గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



రైతులకు రైతు భరోసా సకాలంలో ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకై పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆదివారం గూడూరులో కూడా బిఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ నినాదాలు చేసారు. రైతు భరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్‌తో పాటు జలగం సంపత్‌రావు, రహీంపాషా, ఆరె వీరన్న, బోడ కిషన్, కటార్‌సింగ్, నర్సింహనాయక్, ఎల్లయ్య, నాగరాజు, చీదురు వెంకన్న, మన్మోహన్‌రెడ్డి, ఎదునూరి వెంకన్నలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను అమలు చేయాలి

### తుడుందెబ్బ ఆధ్వర్యంలో కొమురంభీం వర్ధంతి

*గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను పకడ్బందిగా అమలు చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ డిమాండ్ చేసారు. తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో మన్నెం వీరుడు కొము రంభీం 84వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈమేరకు పట్టణ ంలోని బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అక్కడి కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నినదించారు. ఈ సందర్భంగా ఈసం సుధాకర్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల పరిరక్షణ కొరకు ఏర్పాటు చేసిన 1/59, 1/70, పెసా చట్టాలను అనుసరించే ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ పాలన కొనసాగాలని డిమాండ్ చేసారు. జిఓ నం 3ను పునరుద్దరించి 29 ప్రభుత్వ శాఖలలోని జిఓలను చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. షెడ్యూలు ప్రాంతాల్లో అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను ఆదివాసీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలన్నారు. విద్యారంగంలో వెనకబడి ఉన్న ఆదివాసీల కొరకు అన్ని ప్రభుత్వ గురుకులాలు, యూనివర్సిటీలలో, పాఠశాలల్లో అత్యధిక సీట్లు కేటాయించాలన్నారు. రాష్ట్రంలోని నూతన ప్రభుత్వం తీసుకొస్తున్న భూమాత రెవెన్యూ పాలసీలో షెడ్యూలు ప్రాంతానికి ప్రత్యేక కాలం ఏర్పాటు చేయాలన్నారు. ఆదివాసీలకు స్వయం పాలన కోసం అసువులు బాసిన కొమురంభీం పోరాట స్ఫూర్తితో హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసీలు ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్యతో పాటు ఆదివాసీ సంఘాల నాయకులు వాసం ఆనంద్, పొడుగు కృష్ణమూర్తి, దారం స్వామి, మోకాళ్ల వెంకన్న, బత్తుల శ్రీనివాస్, కిరణ్, సునిల్, ప్రశాంత్, శ్రీనాథ్, రాజేష్, కారం లక్ష్మి, ఎస్‌సి జిల్లా అధ్యక్షుడు సుధాకర్, జనార్థన్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపి

*కేసముద్రం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో మహబూబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. మండలంలోని కోరుకొండపల్లి శివారు మేఘ్యాతండాకు చెందిన లకావత్ మౌనిక పిడుగుపాటుకు మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను ఎంపి పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం నుండి అందాల్సిన తక్షణ సహాయం మంజూరు కొరకు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎంపి కోరారు. ఉప్పరపల్లి గ్రామంలో బోనగిరి ఎల్లమ్మ మృతిచెందగా ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన కోమటిరెడ్డి ముత్తిరెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కూడా ఎంపి పరామర్శించారు. ఎంపి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, దస్రునాయక్, దయాకర్, వసంత్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, రావుల మురళి, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## బిసి హక్కుల సాధనసభను జయప్రదం చేయాలి


*కేసముద్రం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



ఈనెల 28న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరగనున్న బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చొప్పరి శేఖర్ విజ్ఞప్తి చేసారు. కేసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం కులగణన చేప డతామనడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. దీనిని పూర్తి చేసి సాధ్యమైనంత త్వరలో పంచాయతి ఎన్నికలు నిర్వహించాలన్నారు. దారిద్ర్య రేఖకు దిగువలో ఉన్న బిసిలకు ముందుగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలన్నారు. జాతీయ స్థాయిలో బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఇలాంటి పలు డిమాండ్లపై చర్చించి తీర్మానించడానికే రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు మడత నారాయణ, దాసరి లింగస్వామి పాల్గొన్నారు.

## గంగారంలో బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా

*గంగారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ఎగవేతపై పార్టీ పిలుపు మేరకు ఆదివారం గంగారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహి ంచారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి రైతు భరోసా కింద ఇస్తామన్న రూ.15వేల సాయాన్ని ఎగబెట్టి కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన అన్ని హామీల అమలులో కూడా మొండిచేయి చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, జిల్లా నాయకుడు ఈసం సమ్మయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి వెంకన్న, జెజ్జరి నరసింగరావు, మాదారపు సతీష్, నేరుకొమ్ముల రవీందర్, యాప కిరణ్, ఇర్ప రఘుపతి, కల్తి సంపత్, జెజ్జరి రాంబాబు, జనగాం రవి, గుంట నరసయ్య, సంజీవ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కేసముద్రం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని గీతాంజలి ఆశ్రమ పాఠశాలకు చెందిన 1998-99 బ్యాచ్ ఎస్ఎస్‌సి విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని బిసిఆర్ కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహించిన ఈ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అప్పటి తమ గురువులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా కొత్త జగన్మోహన్‌రెడ్డి, నిజామాబాద్‌రూరల్ సిఐ పులిగిల్ల నవీన్‌లు పాల్గొన్నారు. తాము పాఠశాలను వీడి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా సిల్వర్‌జూబ్లీ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సృజన, సుమలత, జ్యోతి, భార్గవి, రాజ్యలక్ష్మి, విజయ, మనోహర్, రవీందర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, గోపినాథ్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఘనంగా కొమురం భీమ్ 84వ వర్ధంతి వేడుకలు



### నివాళులు అర్పించిన మంత్రి సీతక్క

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**

ఆదివారం పసర చౌరస్తాలో 84వ కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గొంది కిరణ్, చింత కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి వర్యులు పంచాయితీరాజ్ శాఖ, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతమ్మ విచ్చేసి జెండా ఆవిష్కరించి, కొమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జల్, జంగిల్, జమిన్ నినాదంతో ముందుకు నడిచిన వ్యక్తి కొమరం భీమ్ అని, వారి ఆశయాలు నెరవేర్చాలి అంటే యువత అన్ని రంగాల్లో రానించి హక్కులు సాధించుకోవాలని అప్పుడే తను అనుకున్న ఆశయం నెరవేరుతుందని తెలిపారు. మరో అతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి అల్లెం అప్పయ్య మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లు మానుకొని మంచిమార్గంలో నడవాలని, ఆదివాసీ పోరాటయోధులను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమలో అతిథులుగా విచ్చేసిన ఎంఆర్‌పిఎస్, జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నర్సయ్య శ్యామ్, సతీష్, ఎరుకల సంఘం నాయకులు, కూరాకుల సమ్మయ్య, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు చందా మహేష్, పసర ఆదివాసీ పెద్దమనిషి గొంది రాంచందర్, గొంది పొమ్మయ్య, పాయం నారాయణ, మాజీ సర్పంచ్, ముద్దబోయిన రాము, ఊకె జగ్గారావు, బాలరాజు, ఆదివాసీ సేనా, మడి సాయిబాబా, వార్డ్ మెంబర్, చెరుకుల సురేష్, మహిళా సంఘం, విజయ, పాయం నారాయణ, గొంది మొగిలి, ఊకె రాంబాబు, ఉపాధ్యాయులు, సోలం కృష్ణయ్య, యాలం ఆదినారాయణ, సుతారి పాపారావు, రమేష్, వెంకటేశ్వర్లు, పోతరాజు, సురేందర్, ప్రభాకర్, విద్యార్థి సంఘం నాయకులు, చింత వెంకట్, పండు, జితేందర్, ప్రవీణ్, వివిధ గ్రామాల నుండి నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న డీసీపీ



**చిల్పూరు, అక్టోబరు 20 ప్రభాతవార్త :**

జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం చిల్పూరులోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్‌కు ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్.మోహన్‌బాబు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందచేశారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ సీఐ సిరిపురం నవీన్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నీటిసరఫరా బంద్

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



వరంగల్ వాల్‌మార్టు ప్రాంతంలో ప్రధాన పైపులైన్‌కు ఏర్పడ్డ లీకేజీకి మరమ్మతుల కారణంగా ఆ పరిధిలోని ప్రాంతాల్లో సోమవారం నీటిసరఫరా ఉండదని బల్దియా ఈఈ శ్రీనివాస్ తెలిపారు. ఆ పరిధిలోని శివనగర్, ఆర్‌ఎస్ నగర్, ఎంఎస్ నగర్, చింతల్ మిల్స్ కాలనీ, శాకరాశికుంట, ఎన్‌ఎస్‌నగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని తెలిపారు.

## కళాపోషణ పునర్వైభవానికి పూర్తి సహకారాన్ని అందిస్తా..

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త- బాలసముద్రం:**

అంతరించి పోతున్న కళాపోషణ పునర్వైభవానికి పూర్తి సహకారాన్ని అందిస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని బాలసముద్రంలోని ఏబీవీపీ భవన్‌లో తెలంగాణ రాష్ట్రబాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మీరా సంగీతోత్సవమ్ 2024లో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నవీన కాలంలో సాంస్కృతిక కళను పోషిస్తూ, బాషా ప్రవీణ్యత పట్ల సమాజంలో మెరుగైన అవగాహన కల్పించడం చాలా సంతోషం. రానున్న తరానికి అంతరిస్తున్న కళా పోషణ పునర్వైభం తీసుకోవడంలో స్థానిక ఎమ్మెల్యేగా అన్ని వేళలగా అండగా ఉంటానని, సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకన్న, భద్రకాళి, ప్రధాన అర్చకులు శేషు, పింగిళి వెంకన్న, జగన్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.




## డబ్ల్యూజెఐ జర్నలిస్ట్ ఆత్మీయ సమ్మేళనం

**ఆన్‌లైన్‌లో సంఘం సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలి**

**ప్రతి ఒక్కరు యూనియన్ బలోపేతానికి కృషిచేయాలి**

**డబ్ల్యూజెఐ రాష్ట్ర వర్కింగ్ వైస్ ప్రసిడెంట్ కరుణాకర్**

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వికాస్ డిగ్రీ కళాశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వర్కింగ్ వైస్ ప్రసిడెంట్ కరుణాకర్, యూనియన్ రాష్ట్ర నాయకులు అనిల్ దేశాయ్, అడపు లక్ష్మినారాయణలు మాట్లాడుతూ సంఘం జర్నలిస్టుందరు ఆన్‌లైన్‌లో తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలన్నారు. పలు సంఘాల పేరుతో జర్నలిస్టులను మభ్యపెడుతూ సమస్యలను పరిష్కరించకుండా తమ స్వంత ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. జర్నలిస్టులందరు ఐక్యంగా ఉన్నప్పుడే ఎంతటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని వారు అన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్య వచ్చినా ఏ సమయంలోనైనా వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. రాబోయే రోజుల్లో బిఎమ్ఎస్ అనుబంధ సంఘం జిల్లాలో బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. సంఘంలో పనిచేసే ప్రతి ఒక్కరు ఎవరికి వారే నాయకులం అనుకొని సంఘం ప్రతిష్టకై పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరు మరోకరికి చెప్పుకుంటూ సంఘం బలోపేతానికి కృషిచేయాలని అన్నారు. సంఘం సమాజ హితం, ధర్మం, న్యాయం, హక్కుల కోసం ఎప్పుడూ పోరాటం చేస్తుందని అలా చేయడానికే కంకణ బద్దులై కదలి రావాలన్నారు. మన సంఘంలో ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జర్నలిస్టుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అట్టి జర్నలిస్టు మన యూనియన్ సభ్యుడు కాకున్నా అతన్ని పరామర్శించామన్నారు. రాష్ట్రంలో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా, మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.





విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్, ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# హస్తం పార్టీలో చేరిన మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

*నల్లబెల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల కవితగౌడ్ ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమెకు దొంతి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని ఈ ప్రజాపాలనకు ఆకర్షితురాలునై పార్టీలో చేరినట్లు ఆమె



పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని దేశంలో ప్రస్తుతం ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్న ప్రజలు ఆయా పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన హామి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి రమేష్, పార్టీ యువజన సంఘం నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, స్థానిక నాయకులు బత్తిని మహేష్, డ్యాగల కృష్ణ, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 29తో ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం

*భూపాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 29 వలన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టి ఈ బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సేవాలల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు .ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీ అభ్యర్థులకు టాప్ మార్కులు వచ్చిన జనరల్‌గా కాకుండా రిజర్వేషన్‌గా పరిగణించడం వలన మరో రిజర్వుడ్ అభ్యర్థికి అవకాశం లేకుండా పోతుందని స్పష్టం చేశారు. ఆ విధానాన్ని టిడిపి ఎస్సీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు జీవో 55 ప్రకారం అనిన వర్గాల నిరుద్యోగులు విద్యార్థులకు న్యాయం చేశారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గారు రాజ్యాంగ పరిరక్షణ కోసం రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని సదస్సు నిర్వహిస్తుంటే తెలంగాణలో రాజ్యాంగానికి తూర్పు పడుతున్నారని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆ వర్గానికి ప్రతినిధిగా ఉండి మౌనం వహిస్తున్నారని దళితులు గిరిజనులు బీసీలు మైనార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు బలహీన వర్గాల హక్కులను కాపాడాలని కోరారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని పలువురు బిఆర్ఎస్ నాయకులు ధ్వజం ఎత్తారు. వర్షాకాలం రైతులకు అందాల్సిన రైతు భరోసా ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో ఆదివారం ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదన్నారు. పెట్టుబడి సాయంగా ఇవ్వాల్సిన రైతు భరోసా నిదులు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా రెండు పర్యాయాలు పెట్టుబడి సాయంగా రైతు బందు ఇస్తుందన్నారు. రైతులను మోసం చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. పంట రుణమాఫీ ఇంకా పూర్తి స్థాయిలో జరుగలేదన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇప్పటికైనా రైతు భరోసా నిధులు ఇవ్వాలని లేని పక్షంలో ఉద్యమాలు దృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పత్తినాయక్, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, నాయకులు బాల్నె వెంకన్న, తూటి శ్రీనివాస్, కంది కృష్ణచైతన్య,కుండె మల్లయ్య, చింతకింది వంశీ,ఎండి.రఫీ, అమ్మ రాజేష్, విజయరామరాజు, విజేందర్‌రెడ్డి, అనుముల కుమారస్వామి, ఎడ్ల మల్లయ్య, మూడు రమేష్, కందకట్ల సాంబయ్య, గొడిశాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇసుక లారీ పట్టివేత

*కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని మద్దులపల్లి చెక్ పోస్ట్ వద్ద కాటారం ఎస్సై మ్యాక అభినవ్ సిబ్బందితో సహా తనిఖీలు చేపడుతుండగా అనమానస్పదంగా లారీ కనిపించినట్లు తెలిపారు. దీనితో అట్టి లారీని తనిఖీ చేయగా ఎలాంటి వే బిల్, ఎలాంటి అనుమతి పత్రాలు లేవని తెలిపారు. దీనితో పోలీస్ వారిని చూసి లారీ డ్రైవర్ పారిపోయినట్లు తెలిపారు. వెంటనే లారీ టిఎస్ 19టి 6989పై కేసు నమోదు చేసి లారీ డ్రైవర్, యజమానిపై విచారణలో భాగంగా కేసు నమోదు చేసినట్లు, పూర్తి విచారణ కొనసాగుతున్నట్లు తెలిపారు.



## రైతులను తీరని అన్యాయం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

*నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు రైతులకు ఒక లక్ష రూపాయలు కూడా రైతు రుణమాఫీ చేయకుండా ఎన్నో విషయాల్లో రైతులను అన్యాయం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయని చేతగాని బీఆర్ఎస్ నాయకులు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా తరుగు పేరుతో బస్తాకి నాలుగైదు కిలోల చొప్పున కటింగ్ చేసి రైతులను నిండా ముంచింది నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రబుత్వం చేసిన అప్పులు కట్టుకుంటూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న తీరు టిఆర్ఎస్ నాయకుల ఉనికికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని నర్సంపేట పట్టణ అధ్యక్షులు ఈ రోజు ధర్నాకు రైతులు విద్యార్థులు మేధావులు అందరు రావాలని అనడం గత పది సంవత్సరాలలో రైతులను విద్యార్థులను నిరుద్యోగులను మేధావులను పట్టించుకోనం బిఆర్ఎస్ నాయకులు రోజు రైతులు విద్యార్థులు నిరుద్యోగులు మేదావులు ధర్నాకు రావడానికి పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. గత పది సంవత్సరాలలో గౌడ సంఘం భవనం కట్టించాలేని వెంకట్ నారాయణ రాష్ట్ర రైతులపై ముసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు.

## రాష్ డ్రైవింగ్‌పై కేసులు నమోదు

*నర్సింహులపేట,అక్టోబర్ 20, ప్రభాతవార్త*

మండల కేంద్రంతోపాటు ఖమ్మం..వరంగల్ జాతీయ రహదారిపై ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించినట్లు ఏఎస్ఐ వెంకన్న తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...తనిఖీల్లో బాగంగా రోడ్డు నిబంధనలు పాటించకుండా రాష్ డ్రైవింగ్ చేస్తున్న వాహన ఛోదకులపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమాన విధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసులు రమేష్,రవి,రమేష్ తదితరులున్నారు.

## సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ

**-కాటారం సీఐ నాగార్జున రావు**

*మహాముత్తారం, అక్టోబర్ 20,ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని కోనంపేట క్రాస్ వద్ద ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరగిందని కాటారం సీఐ నాగార్జున రావు తెలిపారు. ఈ మేరకు మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్‌తో కలిసి సిఐ నాగార్జున రావు సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ సాధ్యపడుతుందని, కావున ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

*నల్లబెల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదువుకొని సమాజంలోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జేడి ఫౌండేషన్ సంస్థ స్టేట్ కన్వీనర్ పింగిళి కవితరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నందిగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 103మంది విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణి కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా పాల్గొన్న కవితరెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని అనుభవం, అంఖిత భావం అర్హత గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే విధులు నిర్వహిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ఇలాంటి సకల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకొని తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తే పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు దారులు వేసిన వారవుతారని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు లోనుకాకుండా కష్టపడి ఇష్టంగా చదువుకొని సమాజంలో సుస్థిర స్థానం కల్పించుకొని తల్లిదండ్రులకు ఉన్న ఊరికి చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్య సాధన వైపు ముందుకు సాగితే ఎలాంటి కష్టతరమైన పనిసైతం సులభంగా చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం జేడి ఫౌండేషన్ నిర్వాహకులకు పాఠశాల సిబ్బంది విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకుబ్‌రెడ్డి, శ్రీధర్, ఉమ, అనిల్, రమాదేవి, శ్రీనివాస్, కిషన్, అరుణ, సుచరిత, ఎస్‌కే.సబిరాబాను, సునిత, నాగరాజు, వీరాచారి, స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణి చేశారు.

## బీజేపీ సీనియర్ నాయకులు తెల్లం మృతి బాధాకరం


*అశ్వాపురం,అక్టోబర్20,ప్రభాతవార్త.*

బీజేపీ సీనియర్ నాయకులు తెల్లం కృష్ణమూర్తి మరణం పార్టీకి తీరనిలోటని బీజేపీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం ఆయన రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పొడియం బాలరాజుతో కలసి అమెర్దాలో మృతిచెందిన మృతుని పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి,మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు తాటిపాముల ఐలయ్య,సురకంటి లింగారెడ్డి,మండల అధ్యక్షులు కల్లూరి రామారావు,ప్రధాన కకార్యదర్శి సున్నం సారయ్య,కోలా భాస్కర్,ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు,తాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 21, అక్టోబర్ 2024 16 పేజీలు



## ఘనంగా కొమురం భీమ్ 84వ వర్ధంతి వేడుకలు



16లో.. నివాళులు అర్పించిన మంత్రి సీతక్క

# ముందుకు సాగని పంట సర్వే



2 లో..

ప్రభాతవార్త, వరంగల్ బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ పంట సర్వేకు ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సంవత్సరం పంట సర్వే చేస్తారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అదికారులు (ఏఈఓ) పంట సర్వే చేయాల్సి ఉంటుంది. వానాకాలం పంట చేతికి వచ్చే సమయం సమీపిస్తుంది. ఇప్పటికే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభించేందుకు ఏర్పాటు చేశారు. వరి కోతలు ప్రారంభించే సమయం దగ్గర పడింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పంట సర్వేకు సిద్ధం కావాలి. ఈ మేరకు ఉన్నతాధికారులు సర్వే యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. వ్యవసాయం విస్తరణ అధికారులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సర్వే ప్రారంభించాల్సి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవహరిస్తుండడంతో సర్వే ముందుకు సాగడం లేదు. దీంతో అధికారులు పై ఏఈఓ లపై సీరియస్‌గా ఉన్నారు.వరంగల్ జిల్లాలో 15 మండలాలు ఉన్నాయి. 217 గ్రామపంచాయితీలు ఉన్నాయి.

**సహాయకులను ఇవ్వాలని డిమాండ్**
**ఏఈఓలకు మెమోలు జారి**
**ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చర్యలు**

ప్రభుత్వము డిజిటల్ పంట సర్వే చేయాలని ఆదేశించిన క్రమంలో ఏఈఓలు మాత్రం తమకు సహాయకులను ఇస్తేనే సర్వే చేస్తామని పట్టుబడుతున్నారు. సర్వే చేయడము అంతా తేలికైన పని కాదని తమ విదులను నిర్వర్తిస్తూ సర్వే చేయాలంటే ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో సహాయకులను ఇవ్వాలంటున్నారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు ఏం చేయాలో అర్థం కాక ఏఈఓలకు మెమోలు జారీ చేశారు. అయినప్పటికి స్పందించకపోవడంతో షో కాజు నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లా స్థాయిలో అధికారులు మాత్రం ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారు.

## నర్సంపేటలో పేకాట స్థావరంపై దాడి



2లో..

**పట్టుబడిన వారిలో ప్రముఖులు**
**రూ.33వేలు, తొమ్మిది సెల్‌ఫోన్లు స్వాధీనం**

నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త: నర్సంపేట పట్టణంలో స్థానిక పోలీసులు ఆదివారం పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో పట్టణానికి చెందిన ప్రముఖులు ప్రజాప్రతినిధులు ఉండటం విశేషం. స్థానిక సిఐ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని సర్వాపురంలో మున్సిపల్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం తెలియడంతో దాడి చేశామన్నారు.

# నిరుపయోగంలో డంపింగ్‌యార్డు, సెగ్రిగేషన్‌షెడ్స్



**ఆటకెక్కినా చెత్తసేకరణ, ఘనవ్యర్థల నిర్వహణ ఎరువుల తయారి**
**చెత్తను బహిరంగంగా, ఎక్కడపడితే అక్కడ డంపింగ్ చేస్తున్న పంచాయతి సిబ్బంది**
**రోడ్డు పక్కన బహిరంగ ప్రదేశాల్లో పేరుకు పోయిన చెత్తకుప్పలు**
**చెత్తకుప్పలను చూసి పట్టించుకోని మండల ప్రత్యేక అధికారి, యంపిడిఓ, యంపిఓ**

ప్రభాతవార్త కన్నాయిగూడెం: మండలంలో గ్రామపంచాయతిల్లో పారిశుధ్య నిర్వహణలోపించిందని మండలంలలో ప్రజలు అరోపిస్తున్నారు. మండలంలో గ్రామ పంచాయతిలలో ఉన్నా జనాభాకు తగ్గట్టుగా చెత్తను సేకరించడంలేదనేది ఆ గ్రామంలోఉన్న డంపింగ్‌యార్డు, సెగ్రిగేషన్ షెడ్స్, నిర్వహణ విధానం ఖాళి డంపింగ్‌యార్డులే నిదర్శనంగా నిలుస్తున్నాయి. గ్రామ పంచాయతి సిబ్బంది విధుల్లో ఉన్నాట్టు హజరు చూపించాలి కాబట్టి నామ మాత్రంగానే పారిశుధ్య పనులు చెత్త సేకరణ నిర్వహిస్తున్నారనేది తేటతెల్లం అవుతుంది.



2 లో..

# ముందుకు సాగని పంట సర్వే

మొదటిపేజీ తరువాయి

విషయాన్ని ఉన్నత అధికారులు కూడా తెలియజేశారు. ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు. అక్కడి నుండి ఆదేశాలు రాగానే ఏఈఓలపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆలస్యమైందని డిజిటల్ పంట సర్వే ప్రారంభించడంలో జాప్యం చేయడం సరైంది కాదని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు అంటున్నారు. షోకాజు నోటీసులు కూడా జారీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇంతకుముందు క్లస్టర్ కార్యాలయాలకు, రైతు వేదికలకు ఏఈవోలు వెళ్లి హాజరు వేసుకునే వారు. డిజిటల్ క్రాఫ్ సర్వే ప్రవేశ పెట్టిన తర్వాత ప్రభుత్వము ఈ విధానాన్ని తొలగించినట్లు సమాచారం డిజిటల్ క్రాఫ్ సర్వే యాప్ డౌన్లోడ్ చేసుకొని లింకు ద్వారా హాజరు వేసుకునే విధానాన్ని ప్రభుత్వము ప్రవేశపెట్టింది. ఏఈఓలు అందుకు వ్యతిరేకంగా యాప్‌ను డౌన్లోడ్ చేసుకోకుండా ఆయా క్లస్టర్ల ద్వారా గైర్హాజరైనట్లు పేర్కొంటూ జిల్లా అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం పంపినట్లు తెలుస్తోంది. నిత్యము విధులను నిర్వహిస్తున్నామని గ్రామాల్లో క్షేత్ర పర్యటన చేస్తూ రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్న తమకు సర్వేలో పాల్గొనకపోతే గైర్హాజరైనట్లు ఎలా నిర్ణయిస్తారని ఏఈవోలు అంటున్నారు. పని భారము కారణంగా ఇబ్బందులు పడుతున్న తమకు సహాయకులు లేకుండా డిజిటల్ పంట సర్వే ఎలా సాధ్యపడుతుందని ఏఈవోలు వాపోతున్నారు. వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు ఏఈవోల సంఘాల నాయకులు ఈ విషయంలో చర్చలు కూడా చేశారు. సమస్య కొలిక్కి రాకపోవడంతో ప్రభుత్వము, ఉన్నతాధికారులు ఏమి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. ఈ క్రమంలో ఏఈవోలు ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలి. ఈ వానాకాలం ధాన్యం లక్ష్యానికి మించి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు అంచనా వేసిన సంగతి తెలిసిందే. సన్నరకం, దొడ్డురకం దాన్యం పెద్దమొత్తంలో కేంద్రాలకు చేరనుంది. అందుకు అనుగుణంగా సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం కొనుగోలుకు వేరు వేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పంటల సర్వే ప్రారంభించకపోవడంతో ఏఈఓలపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు గుర్రుగా ఉన్నారు. పంటలసర్వే ప్రారంభించిన విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియపరిచే వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకునేందుకు జిల్లా స్థాయిలో అధికారులు ఉన్నారు.

# వరంగల్ తూర్పులో భగ్గుమన్న రైతులు

రైతుల భారీ నిరసన


హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాలం రైతు భరోసా రూ.15వేలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రైతులు నిరసన తెలిపారు. వరంగల్ తూర్పులో ఖిలా వరంగల్ అమరవీరుల స్థూపం వద్ద వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో రైతులు ప్లకార్డులతో భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల సాక్షిగా అంబేద్కర్ సాక్షిగా ఖిలా వరంగల్ పడమరకోటలో రైతుల కోసం ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా ఇవ్వకపోడం అబద్ధపు మాటలతో అధికార పీఠం ఎక్కిన కాంగ్రెస్ వైఖరికి నిరసనగా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల సాక్షిగా అంబేద్కర్ సాక్షిగా తెలంగాణ తల్లి స్థూపం సాక్షిగా ఖిల్లా వరంగల్ పడమర కోటలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకపోవడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని నిదర్శనమన్నారు. రైతులకు రుణమాఫీ, మద్దతు ధర, రైతుబీమా, సకాలంలో ఎరువులు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. వరంగల్ తూర్పులో సుమారు 1500 మంది రైతులు ఉన్నారని, నియోజకవర్గ ఎమ్మెల్యే కొండా సురేఖకు రైతుల గోస కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి నమ్మి ఓటేసిన వారిని పట్టించుకోకుండా మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతుల సమస్యలు పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో రైతుల పక్షాన నిలబడి మరిన్ని పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.రమేష్‌బాబు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు హరి రమాదేవి, మాజీ కార్పొరేటర్, కుందారపు రాజేందర్, రైతులు, ముఖ్యనాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# అమర వీరుల త్యాగాలను స్మరించుకుందాం

వరంగ్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకుందామని వరంగల్ పోలీసు కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నేటినుంచి అక్టోబర్ 31 వరకు పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీసు ప్లాగ్‌డేను నిర్వహిస్తున్నట్టుగా వరంగల్ కమిషనర్ ప్రకటించారు. ఈ ప్లాగ్‌డేను పురస్కరించుకుని తొలిరోజైన రేపు పోలీసు అమర వీరుల సంస్మరణ దిన నిర్వహించబడుతుందని, కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు అమర వీరుల స్థూపం వద్ద పోలీసు అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తారని తెలిపారు. శోక్‌ట్రిస్ట్ పరేడ్ నిర్వహించబడుతుందన్నారు. పోలీసు కమిషనరేట్ నుంచి అశోక్ జంక్షన్ వరకు పోలీసు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్లాగ్ డే సందర్భంగా రక్తదాన శిబిరాలను హన్మకొండలో 21, 22, కాజీపేటలో 23, వరంగల్ 24న మామనూర్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 25న పోలీసు కమిషనరేట్‌లో, 26న జనగాం డివిజన్ పరిధిలో వర్ధన్నపేట, 27న స్టేషన్ ఘన్‌పూర్, 28న నర్సంపేట, 29 పరకాలలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8 నుంచి ఇంటర్ చదివే విద్యార్థులకు విచక్షణతో కూడిన సెల్ వినియోగంపై, అలాగే డిగ్రీ ఆపై విద్యార్థులకు తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ట్రైసిటీ పరిధిలో వివిధ జంక్షన్లలో పోలీసు అమర వీరులను స్మరిస్తూ ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో పాటు వరంగల్ పోలీసు కమిషరేట్ జాగృతి కళా బృందం సభ్యులచే ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు పాల్గొని పోలీసు అమరవీరుల కుటుంబాలకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.



# ఈ నెల 22న దిశ సమావేశం నిర్వహణ

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**ఖమ్మం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

ఈనెల22న మంగళవారం రోజున కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 22న మధ్యాహ్నం3గంటలకు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో దిశ కమిటి చైర్మన్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు, జిల్లా అధికారులు హాజరుకావాల్సిందిగా కోరారు. ఈ సమావేశానికి జెడ్పి ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, జెడ్పి సిఈఓ, జిల్లాలో నిర్దేశిత కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న అందరు అధికారులు జిల్లా నోడల్ అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరుపయోగంలో డంపింగ్‌యార్డు, సెగ్రిగేషన్‌షెడ్స్



మొదటిపేజీ తరువాయి

కొన్ని ముప్పనపల్లి, గుర్రేవులలాంటి పెద్ద గ్రామపంచాయతిలలో అంతంత మాత్రంగా సేకరించిన చెత్తను గ్రామల వెలుపల డంపింగ్ చేస్తున్నారు, అ తర్వాత అ చెత్తను కాలపెట్టడం వలన వాయు కాలుష్యం ఏర్పాడుతుంది. ముప్పనపల్లి లాంటి గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పక్కనే ఆరుబయట నిబంధనలకు విరుద్ధంగా చేత్తనుపెద్ద మొత్తంలో డంపింగ్ చేస్తుంటే మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారి, మండలప్రత్యేక అధికారి మండలపంచాయితి అధికారులు, విధులకు విరుద్ధంగా డంపింగ్ చేసినా చెత్తను చూసి కూడ చర్యలు తీసుకోకపోవడంతో మండల అధికారుల నిర్లక్ష్యం వలన గ్రామపంచాయితి కార్యదర్శులకు, గ్రామసిబ్బందికి అవకాశంగా మారి వారు ఇష్ట మొచ్చి నట్టుగావ్యవహరిస్తున్నారనేది, కొట్టొచ్చినట్టు కనబడుతుంది. ఈ వ్యవహారం చూస్తుంటే మండలంలో మండల అధికారులు ,గ్రామపంచాయితి అధికారులు పారిశుద్ధ్య నిర్వాహణలో ప్రభుత్వ లక్ష్యాలను తుంగలో తొక్కినారు అనడంలో సందేహంలేదు, మరి ఇప్పటికైనా జిల్లా మండల అధికారులు పారిశుద్ధ్యవిధానాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, గ్రామాల్లో పారిశుద్యపనులు ప్రభుత్వం నిబంధనల మేరకు పనిచేసేల చర్యలు చేపట్టాలని మండల ప్రజాలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మండలపంచాయితిఅధికారి

సాజిదాబేగం

మండలంలో నేను వచ్చినప్పటినుండి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షణ చూస్తున్నాను, అన్నిగ్రామపంచాయితిల్లో డంపింగ్‌యార్డు, సెగ్రిడేషన్ షెడ్స్‌ను పూర్తిగా నిర్వహిస్తున్నాము, పంచాయితి కార్యదర్శులు, సిబ్బంది చేత్తను ఆరుబయట డంపింగ్ చేయ్యావద్దుని చెప్పినాము. ముప్పనపల్లి వద్ద కిరాణం షాపుల యాజమానులు చెత్తను పదేస్తున్నారు. అచెత్తను అక్కడినుండి తరలించాలని సంబందిత గ్రామపంచాయితి సిబ్బందికి సూచించాము.

# నర్సంపేటలో పేకాట స్థావరంపై దాడి

మొదటిపేజీ తరువాయి

ఈ పేకాటలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబుగౌడ్, నర్సంపేట మాజీ జడ్పిటిసి కోమాండ్ల జయ భర్త కోమాండ్ల గోపాల్‌రెడ్డి, ముత్తోజిపేట మాజీ సర్పంచ్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాదిరెడ్డి సాగర్‌రెడ్డి, చిలువేరు శ్రీనివాస్, కోమాండ్ల కర్ణాకర్‌రెడ్డి, పేరాల సమ్మారావు, వేణుముద్దల దేవేందర్, నంద్యాల సురేష్‌రెడ్డిలు పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.33వేల నగదు, 9 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేకాటలో పట్టుబడిన వారు అందరు ప్రముఖులే ఉన్నందున పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# విప్లవాత్మకమైన మార్పులు వేదిక వైద్యరంగం

**మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ**

**రఘునాథపాలెం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ పేర్కొన్నారు. మమత ఆసుపత్రిలో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన టిఎస్ ఎపికాన్ సదస్సు ఆదివారంతో ముగిసింది. చివరి రోజు సభకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొత్త రకాల జబ్బులకు అంతే వేగంతో మందులను కనిపెడుతూ పరిష్కారం చూపుతున్నట్లు పేర్కొన్నారు. టిఎస్ ఎపికాన్ సదస్సుకు రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాను ఎంపిక చేసి మమత ఆసుపత్రిలో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ వేదికలో 60 రాష్ట్రాలకు చెందిన పిజి విద్యార్థులు పాల్గొని వైద్యశాస్త్రంలో కొత్త కొత్త మెళకువలను నేర్చుకున్నారు. ఈ సందర్భంగా 60 మంది స్పీకర్స్, ఈసిజి, వెంటిలేటర్స్ వంటి 3 రకాల వెరైటీలపై వర్క్‌షాపులను నిర్వహించారు. వెయ్యి మందికి పైగా పిజి వైద్యులు పాల్గొని తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. స్టేట్ ఫిజిసియాన్ చైర్మన్ కె.రమేష్, ఖమ్మం ప్రముఖ వైద్యులు కన్నెకంటి శివరామకృష్ణ, శ్రీకాంత్, కొల్లు అనుదీప్, పలు జిల్లాల వైద్యులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

**-ఎదురెదురుగా ఢీకొన్న**

**ట్రాలీవాహనం-బైక్**

*దేవరుప్పుల, అక్టోబరు 20 ప్రభాతవార్త :*
ట్రాలీవాహనం - బైక్ లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామ బస్టాండ్ వద్ద నెలకొంది. సంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దేవరుప్పుల మండలం గొల్లపల్లి శివారు జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై వెనుక నుంచి ఆర్టీసీ బస్సును టీఎస్ 08 ఎఫ్ఎఫ్6836 నంబరుగల బైక్ ఓవర్‌టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ఏపీ 36 టిబి 0985నంబరుగల ట్రాలీ వాహనాన్ని ఢీకొట్టింది. ఈసంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న కర్నూరు జిల్లా ముగితి కి చెందిన బోయ నర్సింహా(20), అదేవిధంగా వనపర్తి జిల్లా మదనపురం కు





చెందిన చిరోలు భారత్(22) ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కాగా, ట్రాలీ వాహనంలో ఉన్న ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను 108వాహనంలో చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

*నర్సంపేట, అక్టోబర్ 20,ప్రభాతవార్త*
రైతు భరోసా అందించకుండా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని నర్సంపేట పట్టణ బిఆర్ఎసళ్ పార్టీ అద్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం రైతు భరోసాను ఎగబెట్టడం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే, వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబందుకు రాంరాం చెబుతున్నారన్న కేసిఆర్ మాట రేవంత్‌రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందన్నారు. కేసిఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు. మేము రూ.15వేలు ఇస్తామన్న సిపాయి ఎక్కడన్నారు. మీరు చెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ.7500 ఇచ్చేందుకు పైసలు లేవా పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశారన్నారు. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమలో బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, గందె రజిత, చంద్రమౌళి, మార్కెట్ మాజీ డైరెక్టర్ పెరుమాండ్ల ప్రభాకర్‌రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, గ్రంధాలయ మాజీ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, పట్టణ ప్రచార కార్యదర్శి మేడిద శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో** :ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావి వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి పాలకులు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీలతో పాలకులు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పోడు రైతులకు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు కూడా కౌలు రైతులను గుర్తించలేదన్నారు. రైతు కూలీలకు 12వేలు ఇస్తామని చెప్పిన పాలకులు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లిస్తామని చెప్పినా ఇంత వరకు కూడా ఇవ్వలేదన్నారు. అనంతరం పాలకుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ధర్నాతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. పోలీసుల



చొరవతో వాహనాలను పంపించారు. వ్యక్తిగత పూచిపైన వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో పిండి కుమారస్వామి, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, గుండెకారి రంగారావు, విద్యాసాగర్, తోటకూరి రాజు, మేర్గు రాంబాబు, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, తోటకూరి శ్రీనివాస్, ఊరటి మైపాల్‌రెడ్డి, బొమ్మగాని వెంకటేశ్వర్లు, శంకేషి కమలాకర్, మోర్తాల రాజు, తోటకూరి ఐలయ్య, కట్టయ్య, మోడెం రాజమౌళి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....** :ఖానాపురం మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అద్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్యలు మాట్లాడుతూ అకాల వర్షాలతో పత్తి, మిర్చి, వరి పంటలు దెబ్బతిని రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో రైతులకు అండగా నిలబడాల్సిన ప్రభుత్వం వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టడం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే అని వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కాస ప్రవీణ్‌కుమార్, బూసబోయిన రమఅశోక్, పద్మావతి, వెంకన్న, గుగులోతు సుమన్, జాటోతు అశోక్, మాజీ ఎంపిటిసి షేక్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....:** రైతులకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విధానాలకు నిరసనగా నెక్కొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టిరు. నెక్కొండ మండల నాయకులు మాట్లాడుతూ రైతు భరోసాపై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి చూపిందని ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికి నేటికి రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. రైతు భరోసా విధి విధానాలతో రైతు బంధు పథకాన్ని శాశ్వతంగా ఎత్తగొట్టే కుట్రలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతు పెట్టుబడి సాయం కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన రైతుల నెత్తిన కాంగ్రెస్ సర్కార్ పిడుగు వేశారని, వానాకాలం పంట సీజన్ పూర్తయ్యాక రైతు భరోసా ఇవ్వడం లేదని తేల్చి చెప్పి రైతన్నల కడుపు కొట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు మాజీ ఎంపిపి మాజీ జడ్పిటిసి మాజీ వైస్ ఎంపిపి సొసైటి చైర్మన్ మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపిటిసిలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల యువ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిని నెరవేర్చకుండా రైతులకు రైతు బంధు పథకాన్ని అమలు చేయకుండా దాటవేస్తుందనే క్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతుల ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలంలోని శనిగరం క్రాస్‌రోడ్డు జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఓడెక్కేదాక ఓడ మల్లన్న అధికారంలోకి రాగానే అదేదో మల్లన్నలా పరిపాలన కొనసాగించడం బాదాకరమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ వ్యవసాయ సాగు ప్రారంభంలోనే రైతు బందు పథకాన్ని ఎకరాకు మొదటి విడుత 5వేలు యాసంగి సమయంలో మరో 5వేలు ఎఆంటి ఆంక్షలు లేకుండా రైతుల ఖాతాల్లో పంట సాయం కోసం ఆర్థిక సాయం అందించారని దానిని ఎక్కిరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తుతం అన్నదాతల జీవితాలతో ఆడుకుంటూ రుణమాఫీలో కొర్రీలు పెట్టి ఇటు రైతు బందు అన్నదాతలకు అందకుండా చేశారని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి రైతులకు వ్యతిరేకంగా ప్రకటించిన విషయాన్ని వెనక్కి తీసుకోవడంతో పాటు బేషరతుగా అన్నదాతలకు క్షమాపన చెప్పిరైతు బందు 15వేలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని లేని పక్షంలో అన్నదాతలకు అండగా ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ రాస్తారోకోతో జాతీయ రహదారిపై వాహనాలు స్థంబించిపోయాయి. విషయం తెలుసుకున్న గ్రామీణ సిఐ సాయిరమణ ధర్నా వద్దకు చేరుకొని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడి శాంతింప చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్లస్టర్ ఇంచార్జిలు మాజీ ప్రజాప్రతినిధులు ఆయా గ్రామా పార్టీ అధ్యక్షులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# అనుమానాస్పదంగా యువకుడి మృతి

*గార్ల, అక్టోబర్20 ప్రభాతవార్త:*



యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన విషాద సంఘటన ఆదివారం మండలంలో జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి సీతంపేట గ్రామానికి చెందిన యువకుడు గుమ్మడి మహేష్(32) మండల ఎంపిడిఓ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం తెల్లవారు జామున అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సైలు ఎన్.జీనత్‌కుమార్, తిరుపతిలు పోలీస్‌సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగితెలుసుకున్నారు. మృతుడి ఒంటిపై, నోటిపై గాయాలు ఉండటం అనుమానాస్పదంగా ఉందంటు మృతుడి సహోదరుడు గుమ్మడి రాజు ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు ధర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా సిఎం చిత్రపటానికి పాలాభిషేకం


*గార్ల, అక్టోబర్20 ప్రభాతవార్త:*



మండల కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో ఆదివారం స్థానిక నెహ్రూసెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం నిర్వహించారు. సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజిఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్,లు పాల్గొని మండల కాంగ్రెస్‌పార్టి నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఇటివల ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షాలకు సిఎం రేవంత్‌రెడ్డి మండలంలో పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు 10వేల రూపాయలను రైతు అకౌంట్‌లో జమచేసి ఆదుకున్నారన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడు నష్టపరిహ్యారం చెల్లించి ఆదుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇదేమాదిరిగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతుల గోడుపట్టించుకోవడం, రుణాలు మాఫి చేయడం, ధాన్యంనకు గిట్టుబాటు ధర చెల్లించడం, రైతును రాజును చేయడం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఆద్వర్యంలోనే సాధ్యం చేయడం జరుగుతుందని పెర్కొన్నారు. రైతులు తీసుకున్న 2లక్షల వరకు రుణాలు మాఫియే కాక పంటనష్టం పరిహారం, రానున్న రోజుల్లో రైతులందరికి రైతుబంధు అందించి ఆర్థికంగా ఆదుకోనున్నదన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టి నాయకులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, షంషాద్‌బేగం, కొనతం సత్యనారాయణరెడ్డి, కట్టాశ్రీనివాస్, హతిరాంనాయక్, మన్నెపల్లి వెంకయ్య, బాదావత్‌రవి, చాంద్‌మల్, దీకొండరాము, లింగాల నాగేశ్వరావు, పృద్విరాజ్, కోలకుమార్, పిల్లలమర్రి వీరస్వామి, కడియం వెంకన్న, కామునిశ్రీనివాస్, మాన్సింగ్, మోతిలాల్, పాలేరు వెంకటేశ్వర్లు, యాకూబ్‌పాష, ఎర్రగడ్డ శ్రీనివాస్, గోస్‌నగేష్, రమణ, యాఊత్‌కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

# గౌడ సంఘం అధ్యక్షునిగా నరేష్

*నల్లబెల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని లెంకాలపల్లి గ్రామ గౌడ కుల సంఘం అధ్యక్షునిగా మోటపోతుల నరేష్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం గౌడ కుల సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షునిగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా మాజీ ఉపసర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా గడ్డమీది రత్నాకర్‌గౌడ్, కోశాధికారిగా గడ్డమీది సాంబయ్య, కార్యవర్గ సభ్యులుగా బాబు, పొన్నం మొగిళి, ఏరుకొండ రాములు, కత్తి తిరుపతి, గన్నెబోయిన రాజులతో పాటు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, అక్టోబర్ 20,(ప్రభాతవార్త)

అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు మండలంలోని ఆర్ అండ్ బి నుండి భావు సింగ్‌పల్లి వరకు రూ. 1.06 కోట్లతో నిర్మించుకున్న రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే బావుసింగ్ పల్లి నుండి ముచ్చినిపర్తి వరకు బీటీ రోడ్డు మరమత్తుల కోసం రూ. 1.50 కోట్లు, జూకల్ పెట్రోల్ పంపు నుండి బీటి రోడ్డు వరకు రూ. 1.25 కోట్ల నిధులతో చేపట్టనున్న బీటి రోడ్డు మరమ్మత్తుల పనులకు ఆయన లాంచనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ రోడ్ల నిర్మాణం కోసం అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం



కోట్లాదినిధులు ఖర్చు చేసి అభివృద్ధి పథకంలో నింపుతుందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుతవం ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి వమ్ము చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని చెప్పారు. తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేపట్టి ఆయకట్టు రైతులను ఆదుకోవడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో భ్రష్టుపట్టిన పాలనకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం సువరిపాల నను అందిస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, నాయకులు చిలుకల రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, దెబ్బెట అనిల్, సంతోష్, నరేందర్, పాపిరెడ్డి, రవి, అరకొండ కుమార్, గడ్డం కొమురయ్య, సుదర్శన్, శ్రీనివాస్, జంపయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

కాటారం, అక్టోబర్ 20,(ప్రభాతవార్త)



కాటారం మండల గుండ్రాత్‌పల్లి గ్రామపంచాయతీలోని కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి ఆదివారం ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్ దగ్గర పాలాభిషేకం చేశారు. ప్రజల కోరిక మేరకు గుండ్రాత్‌పల్లి నుండి ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్ వరకు రోడ్డు నిర్మాణం కొరకు రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామ కమిటీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, టెంపుల్ పూజార్లు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వం గద్దె దిగాలి

### -బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

చిట్యాల, అక్టోబర్ 20,(ప్రభాతవార్త)

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, ఆపార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్లు ఆరోపించారు. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చి పిలుపుమేరకు ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయకుండా, వేసంగిలో ఇస్తామని చెప్పడం అవివేకమని ఎద్దేవా చేశారు. రైతాంగానికి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వమ్ము చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్రావు, రాజేందర్, మాజీ సర్పంచులు పులి వెంకట్, పుట్టపాక మహేందర్, నాయకులు పిట్ట సురేష్ బాబు, శంకర్ కర్రె అశోక్ రెడ్డి, కుమార్, రమణాచారి, రవీందర్, భద్రయ్య, రాజు, శ్రీదేవి, మల్లక్క, సరోజన, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తాడిచర్ల ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురికి నీరు

### -పట్టించుకునే నాధుడు కరువు

మల్హర్‌రావు, అక్టోబర్ 20,(ప్రభాతవార్త)



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహిస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ప్రధాన రహదారిపై ఇండ్లలో నుంచి వచ్చే డ్రైనేజీ నీరు దర్జాగా ప్రవహిస్తున్న అధికారుల కంటికి మాత్రం కనబడడం లేదు. తాడిచర్ల ప్రధాన కూడలి హనుమాన్ సెంటర్ నుండ మానేరుకు వెళ్లే బీటి రోడ్డుపై పోస్ట్ ఆఫీస్ దగ్గర నుండి మొదలుకొని దుర్వాసనతో కూడిన మురికి నీరు ప్రవహిస్తుంది. రోడ్డుకు ఇరువైపులా నాలాలు ఏర్పాటు చేయవలసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు .రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో చేరి వాహనాలు వెళుతున్నప్పుడు రోడ్డుపై నడుస్తున్న పాదాచారులపై ద్విచక్ర వహనాలపై వెళ్తున్న వారిపై పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛ భారత్ అనే నినాదంతో ముందుకెళ్తున్న ప్రధాన రహదారిపై ఇంత జరుగుతున్న మురుగునీరు రోడ్డుమీదికి రాకుండా కనీసం ఇంకుడు గుంతలు ఏర్పాటు దిశగా ఆలోచించకపోవడం గమనార్హం.

## ఇల్లందులో విలేఖరిపై దాడి అమానుషం

### -టీయూడబ్ల్యూజె జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్

మల్హర్‌రావు, అక్టోబర్ 20,(ప్రభాతవార్త)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గురువారం రాత్రి విలేఖరి నిట్టా సుదర్శన్‌పై దుండగులు మారణాయుధాలతో దాడి చేయడం అమానుషమని, అట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా టియుడబ్ల్యూజె (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుదర్శన్‌పై దాడిని నిరసిస్తూ, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల తీసుకొచ్చిన పలు చట్టాలను ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అమలు చేయాలని కోరారు.

## జిల్లా ముదిరాజ్ యూత్ కమిటీ ఉపాధ్యక్షునిగా ముద్రవేణి సురేష్

మల్హర్‌రావు, అక్టోబర్ 20,(ప్రభాతవార్త)

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ముద్రవేణి సురేష్‌ను జిల్లా ముదిరాజ్ యూత్ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ముదిరాజ్ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన యూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా అధ్యక్షులుగా మారబోయిన ధనంజయ్, ఉపాధ్యక్షులుగా ముద్రవేణి సురేష్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల కేశవులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, మరియు మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్ మరియు ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.



## రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

### -కాటారంలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా,రాస్తారోకో

కాటారం, అక్టోబర్ 20,(ప్రభాతవార్త)

రైతు భరోసా ఎగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధు ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులకుఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని స్వాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను



నిరసిస్తూ రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నిరసన తెలిపింది. హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇచ్చిన హామీలను మాయ మాటలతో మరిపిస్తూ పక్కతోవ పట్టిస్తూ హైడ్రామా ఆడుతున్నారన్నారు. కాటారం ముఖ్య కూడలిలో నినాదాలతో, నిరసనలు తెలిపారు. నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఊర వెంకటేశ్వరరావు, మండల లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, మంథని నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగొర్ల వెంకటస్వామి, జక్కు శ్రావణ్, ఆత్మూరి బాలరాజు, తైనేని సతీష్, టౌన్ అధ్యక్షులు ఉప్పు సంతోష్, నిట్టూరు శేఖర్, మహిళా నాయకురాల్లు మమత, మంతెన అర్చన, నాగమణి, గాలి సడవలి, వంగల రాజేంద్ర చారి, జాగిరి మహేష్, తూటి మనోహర్, చింతకాని చక్రి గౌడ్, పొట్ల బానయ్య, మాదాసు ముండి, శేఖర్ రెడ్డి, జాడి శ్రీశైలం, గూడూరు రమేష్,కొండపర్తి రమేష్, మానెం రాజబాబు, పైడాకుల మహేందర్, పున్నం సతీష్, గడిపల్లి రవి, జిమూడ వంశీ, మరియు రైతులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అసమర్థ పాలన , బిఆర్ఎస్

**భీమదేవరపల్లి, అక్టోబర్ 20, (ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అసమర్థత పాలన చేస్తుందని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రోజున రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ అగ్రనేతల ఆదేశాల మేరకు ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతు భరోసాపై నిరసన చేపట్టి అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి హామీల ద్వారా ప్రలోభ పెట్టి అధికారంలోకి రాగానే ఎన్నికల హామీల ద్వారా ప్రలోభ పెట్టి అధికారంలోకి రాగానే ఎన్నికల హామీలు మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు పదివేలు ఇచ్చి ఆదుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసి ఇప్పటివరకు రైతులకు పెట్టుబడి సాయం అందించక మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. మహిళలకు గృహలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి రుణమాఫీ అసంపూర్తిగా చేసి వృద్ధాప్య దివ్యాంగ వితంతు పెన్షన్ ఎన్నికల సమయంలో పెంచి ఇప్పటివరకు అమలు పరచకపోవడం కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనే అని ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంఘ సంపత్, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, ఉద్యమకారుడు రాగం రమేష్, కొత్తకొండ దేవస్థాన మాజీ ఛైర్మన్ కుమార స్వామి, దార్నా శ్రీనివాస్, అప్పని భిక్షపతి, టిఆర్ఎస్ పార్టీ యూత్ మండల ప్రధానకార్యదర్శి గుడికందుల రాజు, కనకయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## అయ్యప్ప గురుస్వామికి శ్రీగురు పురస్కారం

**కేసముద్రం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



కేసముద్రంకు చెందిన అయ్యప్ప గురుస్వామి పోలెపెల్లి యాకుబ్‌రెడ్డి శ్రీగురు పురస్కారం అందుకున్నారు. ఈమేరకు హైదరాబాద్‌లో ఆదివారం ఉప్పల్ మహశాస్త్ర సేవా సంఘం ట్రస్టు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని యాకుబ్‌రెడ్డికి ప్రధానం చేసారు. ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ సుదగాని రాజు నేతృత్వంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ ఉత్సవానికి విశిష్ట అతిథిగా కేరళ తాంత్రి విష్ణు నారాయణపొట్టి పాల్గొని ఆయన చేతుల మీదుగా గురుపురస్కారం అందజేసారు. యాకుబ్‌రెడ్డితో పాటు కేసముద్రం అయ్యప్ప ఆలయ కమిటీ బాధ్యులు ఓలం చంద్రశేఖర్, బోగోజు నాగేశ్వరాచిర,వ గురుస్వాములు తరాల సంపత్, వేముల వెంకటేశ్వర్‌రెడ్డి, గాంధ్ర వెంకట్‌రెడ్డి, కొత్తపెల్లి శేఖర్, చింత నాగేశ్వర్‌రావులు అదే వేదిక మీద శ్రీగురు పురస్కారాలను అందుకున్నారు.

## ప్రభుత్వం ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

**- ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 20 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు పాల్గొనే విధంగా రాష్ట్రంలో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తుందని క్రీడలను ప్రోత్సహించటకు ప్రభుత్వం తగిన విధంగా చర్యలు చేపడుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న 2024-25విద్యాసంవత్సరం అంతర్ కళాశాలల పురుషుల క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేయూ విశ్వవిద్యాలయం పరిధిలో మంచి క్రీడాకారులను తయారుచేయుటకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఇందుకు కావాల్సిన ప్రణాళికలు తయారుచేసి తమకు పంపిస్తే కేయూ ఉపకులపతితో మాట్లాడి క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా తగు చర్యలు చేపడుతానని ఆయన అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించటకు అంతర్ కళాశాలల క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కేయూ స్పోర్ట్స్ బోర్డు సంచాలకులు ప్రొ.వెంకయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పుల్లా రమేష్, ఇవి శ్రీనివాస్, ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.భాస్కర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డా.ఆర్. ఆదిరెడ్డి, డా.గిరిప్రసాద్, హెల్త్‌సెంటర్ నిర్వాహకులు సలీం, ప్రవీణ్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బాల్ బ్యాడ్మింటన్‌లో మొదటి బహుమతి వాగ్దేవి కళాశాలకు, రెండవ బహుమతి సీకెఎం కళాశాలకు, ఖోఖో విన్నర్స్ కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, రన్నర్స్ కేడీసీ, సాఫ్ట్‌బాల్ విన్నర్స్ ఆర్ట్స్ కళాశాల, రన్నర్స్ వాగ్దేవి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ట్రోఫీలను అందచేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాపై పూటకో మాట మాట్లాడడం విడ్డూరం

**-హింగే భాస్కర్**

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**



మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా రూ.15వేలు, ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని ఈ సందర్భంగా మండల కంద్రంలో ధర్నా నిర్వహించారు. రైతు రక్షణ సమితి జిల్లా నాయకులు హింగె భాస్కర్ కోరుతూ సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు వినతిపత్రం ఇవ్వనున్నట్లు రైతు రక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీపతి రవీందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**రాయపర్తి, అక్టోబరు 20 ప్రభాతవార్త :**

మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. రాయపర్తి మండలం మైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మత్స్యశాఖ అధికారులతోకలిసి చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థికాభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారనితెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్, మండలపార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



## కేయూ వీసీగా ఆచార్య ప్రతాప్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 20 ప్రభాతవార్త :**



అందరి సహకారంతో విశ్వవిద్యాలయ అభివృద్ధి చేద్దాం అని కేయూ నూతన వీసీ ఆచార్య కర్నాటి ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పుష్పగుచ్ఛంతో వీసీ ప్రతాప్‌రెడ్డిని స్వాగతం పలికారు. అనంతరం ఆచార్య రెడ్డి వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. పాలక మండలి సభ్యులు డా.బి.రమ, డా.సుదర్శన్, డా.సుకుమారి డా.ఎం.నవీన్, డా.చిర్రారాజు, పుల్లూరి సుధాకర్‌తోపాటు పలువురు డీన్‌లు, ప్రిన్సిపాల్స్, విభాగ అధిపతులు, అసోసియేషన్ బాధ్యులు, పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు అభినందించారు.

## రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు

**-శనిగరపు సాహు**

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

కొత్తపల్లి నుండి ఎల్కతుర్తి వరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిల సహకారంతో నిధుల కేటాయింపు కోసం రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి బహుజన ఉద్యమ నాయకులు పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ కొత్తపల్లి నుండి ఎల్కతుర్తి వరకు ప్రయాణికులు ఇబ్బంది పడకుండా నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పనుల కోసం రూ.77.20 కోట్ల నిధులు మంజూరు చేయించి ప్రయాణికులు ప్రజల కష్టాలు తీర్చినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కి యూత్ కాంగ్రెస్ తరపున, హుస్నాబాద్ ప్రాంత ప్రజల పక్షాన, యూత్ కాంగ్రెస్ నాయకులు శనిగరపు సాహు మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన పొన్నం ప్రభాకర్

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**



మండలంలోని వాల్లుపూర్ గ్రామములో ఆదివారం మంచినీటి శుద్ధి కేంద్రంను, చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి చేసిన పొన్నం అనూప్ వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, గ్రామ అధ్యక్షులు గౌతం సంతాజీతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు గౌతం మాట్లాడుతూ.. గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి రూ.లక్ష 96వేలు విలువ చేసే వాటర్ ప్లాంట్ మెటీరియల్ ఇప్పించడం జరిగిందని, గ్రామస్తులు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.